304144

ఆంధ్ర సంచిత్ర వార పత్రిక
చందా వివరాలు
సంవత్సర చందా 26-00 31-20
అర్ధ సంవత్సరం 13-00 15-60
3 మాసములు 6-50 7-80

సుదినం
మంగళవారం
6-11-'73

THE ANDHRA PATRIKA
Regd. No. 1118

PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODHARAKA K.NAGESWARA RAO

సంపుటం 60
సంచిక 209
పుటలు 4 వెల 16 పైసలు
(విజయవాడద్వారా 21 పైసలు)

కాంగ్రెస్ వాదుల సమావేశంలో నాయకత్వ సమస్య చర్చకురాదు: హైదరాబాదులో శ్రీ శర్మ స్పష్టీకరణ

(ఆంధ్రపత్రిక విలేకరి)

హైదరాబాద్, నవంబరు 5: "ఇవాళటి కాంగ్రెసువాదుల సన్నాహ సమావేశము: ఆరు సూత్రాల పథకాన్ని వివరణలలో అనామతించడంతో ముగుస్తుందని, శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకత్వం గురించి యీ సమావేశం చర్చించబోదని" కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ ఎస్. డి. శర్మ నేడిక్కడకు రావడంతోటే స్పష్టం చేశారు.

ఆంధ్ర కాంగ్రెస్ ఉన్నతాధికార సంఘ సభ్యులు ఇవాళ్ల సమావేశానికి హాజరుకావాలని ఆయన వెల్లడించారు. అయితే తమను కలుసుకోవదలచినవారిని తాము కలుసుకుంటామని, ఎవరైనా నిష్కర్షగా తమలో చర్చలు జరుపవచ్చునని శ్రీ శర్మ పేర్కొన్నారు.

కాంగ్రెసు అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి శ్రీమతి మరకతం చంద్రశేఖర్, దేశీయాంగ శాఖ సహాయమంత్రి శ్రీ కె. సి. పంత్ యీ ఉదయం యిక్కడకు వచ్చారు.

విమానాశ్రయంలో వారికి పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య, కేంద్ర కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ జి. వెంకటస్వామి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మాజీ మంత్రులు సర్వశ్రీ జలగం వెంగళరావు, జె. చొక్కారావు, నూకల రామచంద్రారెడ్డి, పలువురు పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యులు, శాసనమండలి సభ్యులు ఘనస్వాగతం చెప్పారు.

పత్రికా ప్రతినిధులు "దిల్‌కుషా" ప్రభుత్వ అతిథిగృహంలో శ్రీ శర్మను కలుసుకొని, శాసనసభ కాంగ్రెసు పక్ష నాయకుని ఎంపిక గురించి అడుగగా, యిది ముఖ్యమైన సమస్యకాదని, యిది కాంగ్రెసు అంతరంగిక వ్యవహారమని ఆయన చెప్పారు.

నేర్పాటు ఉద్యమ ఆరంభంలో ఆంధ్ర ప్రాంతానికి చెందిన కాంగ్రెసు శాసనసభ్యులు పార్టీకి యిచ్చిన రాజీనామాల గురించి అడుగగా, అవి తమవద్ద మాత్రము లేవని శ్రీ శర్మ బదులు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో నవంబరులోగా ప్రజా ప్రభుత్వము ఏర్పడగలదని కాంగ్రెసు అధ్యక్షుడు మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ప్రజా ప్రభుత్వము ఏర్పడిన వెంటనే ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ సంఘము పునరుద్ధరింపబడగలదని వివరించారు.

కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ శర్మ, కేంద్ర మంత్రి శ్రీ పంత్‌లను ఇవాళ ఉదయం కలుసుకొని సంప్రతింపులు జరిపినవారిలో ప్రత్యేక తెలంగాణా కాంగ్రెసు ఫోరమ్ అధ్యక్షుడు డా. మర్రి చెన్నారెడ్డి, మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు, మాజీ మంత్రులు సర్వశ్రీ రామకృష్ణారావు, జి. బసిరెడ్డి, కృష్ణమూర్తి నాయుడు, టి. అంజయ్య, మదన్ మోహన్, మద్దూరు సుబ్బారెడ్డి, జె. చొక్కారావు, శాసనసభ సభాపతి శ్రీ పిడతల రంగారెడ్డి, పార్లమెంటు సభ్యులు శ్రీ ఎస్. బి. పి. పట్టాభి రామారావు, శ్రీ పెండేకంటి వెంకట సుబ్బయ్య, శ్రీమతి టి. లక్ష్మీ కాంతమ్మ ప్రభృతులు వున్నారు.

గవర్నరు సలహాదారు శ్రీ హెచ్. వి. నరీన్ కేంద్రమంత్రి శ్రీ పంత్‌ను కలుసుకొని చర్చలు జరిపారు.

రాజభవన్ అతిథి గృహంలో శ్రీ పంత్‌తో డా. చెన్నారెడ్డి సంప్రతింపులు జరిపారు తా విద్దరము అన్ని విషయాల చర్చించామని డా. చెన్నారెడ్డి విలేకరులకు చెప్పారు.

కేంద్ర రాష్ట్ర నాయకుల వద్ద జరిగిన సంతవాదంలో నాయకత్వం సమస్యకూడా ప్రస్తావనకు వచ్చినట్లు తాము వినలేదు.

నాయకత్వ సమస్యపై బహు జనాభిప్రాయం తెలుసుకుంటారా అని విలేకరులు అడుగగా, నాయకత్వ సమస్యపై మాట్లాడేందుకు తమంతట తాముగా ఏదీ ప్రతిపాదించబోమని, నాయకత్వ సమస్యపై చర్చలు ఎప్పుడు జరుగవన్నది నిశ్చయం కావలసి వున్నదని శ్రీ శర్మ చెప్పారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రజా లభిప్రాయ ప్రకారం అన్ని సాఫీగా పరిష్కారమవుతాయని ఒక ప్రశ్నకు సమాధానంగా ఆయన చెప్పారు.

ఆరు సూత్రాల పథకం ఆమోదింపబడిన తరువాత ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి రద్దు విషయమై ఆ సమితి వాయకులలో తాము మాట్లాడుతామని, సి. సి. సి. పునరుద్ధరింపబడిన తరువాత దానికి ఎన్నికలు జరుపడానికి కొంతకాలము పడుతుందని కాంగ్రెసు అధ్యక్షులు చెప్పారు.

ప్రాథమిక సరుకులకు మంచిధరలు మలేసియా మంత్రి సూచన

కౌలాలంపూర్, నవంబర్ 5: ప్రాథమిక సరకులకు మంచి ధర సంపాదించడం కోసం ఆగ్నేయ ఆసియాలోని నిర్మమాన దేశాలు వ్యవసాయ ఉరుపాలని మలేసియా ఆర్థికమంత్రి శ్రీ టున్‌టాన్ సియూసిన్ నేడిక్కడ సూచించారు.

ఒక బ్యాంకింగ్ కన్సల్టెన్సీ ప్రారంభోత్సవ సభలో ఆయన ప్రసంగిస్తూ చమురు ఉత్పత్తి చేసే దేశాలు ఏకపక్షపు పెట్రోలియమ్ ఎగుమతి సంస్థద్వారా తమ ఉత్పత్తులు విక్రయాలు సాగించి, మంచిధరలు తెచ్చుకొంటున్నాయని ఆగ్నేయ, ఆసియాదేశాలు తమ ప్రాథమిక సరకులకు ఈ మార్గం అనుసరించాలని అన్నారు.

ఉత్పత్తి వస్తువుల ధరలను ఉత్పత్తిదారులు నిర్ణయిస్తుండగా ప్రాథమికసరకుల ధరలను వినియోగదారులు ఎందుకు నిర్ణయించాలని ఆయన ప్రశ్నించారు.

మిత్రరాజ్యాలకు మామూలుగా చమురు సప్లయి: అరబ్ రాజ్యాల కొత్త కృషి

కువైట్, నవంబర్ 5: మిత్ర రాజ్యాలకు మామూలుగా సప్లయి అయ్యే చమురు కోటా తగ్గకుండా వీలైనంతవరకు కృషి చెయ్యడానికి, ఇస్రాయేల్‌కి మద్దతు, యిస్తున్న అమెరికా, హెూలాండులకు చమురు సప్లయి నిషేధించడానికి, చమురు ఉత్పత్తిని యింకా తగ్గించి వేయడానికి పర్షియన్ సింధుశాఖ రాజ్యాలు అరు (ఇరాన్, ఇరాక్, కువైట్, కటార్, సవూదీ అరేబియా, సంయుక్త అరబ్ రిపబ్లిక్ ఎమిరేట్‌లు) నేడు నిర్ణయించాయి.

అమెరికా, హెూలాండులతో పాటు చమురు ఎక్కువగా వినియోగించే మరికొన్ని దేశాలకు చమురు సప్లయిని పూర్తిగా నిలిపి వేయడానికి కూడా వీరు తలపెట్టినట్లు తోస్తున్నది.

ఇస్రాయేల్‌తో యుద్ధాన్ని తమపక్షాలపై ముగిసవడేసే ఉద్దేశంతో చమురును ఒక అస్త్రంగా పరింత తీవ్ర ధోరణిలో ప్రయోగించడానికి వీరు ఆయత్తపడినట్లు నేటి నిర్ణయం బట్టి తోస్తున్నది.

సెప్టెంబర్ ఉత్పత్తితో పోల్చి చూస్తే ఈ నెల 75 శాతం తగ్గించడానికీ, డిసెంబర్‌లో తిరిగి ఒక బరువుశాతం తగ్గించడానికి ఈ రాజ్యాలు నిర్ణయించాయి. లోగడ అనుకొన్న 50 శాతం కాకపోయినా అదనంగా 25 శాతం తగ్గించు చేసే రాజ్యాలు తమ ఉత్పత్తిలో నాల్గవవంతు తగ్గించదలచడంవల్ల తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని జపాన్ సమాజవరులశాఖ అధినేత శ్రీ యమగూచా నేడిక్కడ పేర్కొన్నారు.

ఈ నెల 75 శాతం తగ్గించడానికి, డిసెంబర్‌లో తిరిగి ఒక బరువుశాతం తగ్గించడానికి ఈ రాజ్యాలు నిర్ణయించాయి. లోగడ అనుకొన్న 50 శాతం కాకపోయినా అదనంగా 25 శాతం తగ్గించు చేసే రాజ్యాలు తమ ఉత్పత్తిలో నాల్గవవంతు తగ్గించదలచడంవల్ల తీవ్ర పరిణామాలు ఏర్పడగలవని జపాన్ సమాజవరులశాఖ అధినేత శ్రీ యమగూచా నేడిక్కడ పేర్కొన్నారు.



అరబ్ ట్రేడ్ యూనియన్‌ల ఆంక్ష

(పెపోలీ, నవంబర్ 5: అరబ్ రాజ్యాలలోని అన్ని రకాల అమెరికన్, డచ్ ప్రయాణ సరకుల రవాణా కార్యక్రమాలకు సహకార మివ్వకుండా బహిష్కరించడానికి అంతర్జాతీయ అరబ్ ట్రేడ్‌యూనియన్‌ల కన్వెడరేషన్ నిన్న యిక్కడ తీర్మానించింది.

ఇస్రాయేల్‌కు విశేషంగా తోడ్పడుతున్న ఇతర రాజ్యాల విషయంలో కూడా ఇదే నిర్ణయం ప్రవర్తించడానికి కన్వెడరేషన్ తీర్మానించింది.

మళ్లీ యుద్ధానికి అరబ్బుల సన్నాహాలు: దయాన్ ఆరోపణ

టెల్‌అవీవ్, నవంబరు 5: ఈజిప్టు యుద్ధ సన్నద్ధమైన సైనిక బలాలను సమీకరిస్తున్నదని ఇస్రాయెల్ ఆరోపించింది. సూయజ్‌కాలువ ప్రాంతంలో ఈజిప్టు సైన్యం జరుగుతున్న యీ సైనిక సమీకరణను బట్టి మధ్యప్రాచ్య యుద్ధం పునఃప్రారంభం కావచ్చునని భావించబడుతున్నది.

ఇస్రాయేల్ రక్షణమంత్రి జనరల్ మోషే దయాన్, రాత్రి విలేకరులతో మాట్లాడుతూ 'యుద్ధం అంతంకాలేదన్న విషయాన్ని మనము గుర్తించాలి' అనతలవారు తమ బలాలను సమీకరిస్తున్నారు. వారు మళ్లీ యుద్ధం ఆరంభిస్తే మనము ఆశ్చర్యపడ నవసరం లేదు' అన్నారు.

టెల్‌అవీవ్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులైన సైనికులను చూడటానికి వెళ్లినప్పుడు జనరల్ దయాన్ యీ ఆరోపణ చేశారు.

ఈజిప్టు బలాలు యుద్ధానికి సంసిద్ధంగా వున్నాయని ఇస్రాయెల్ సైనిక స్కంధావారం గూడా ఒక ప్రకటన చేసింది.

చక్రబంధంలో చిక్కుకొనివున్న ఈజిప్టు తృతీయ సైన్యం తాలూకు కొన్ని దళాలు సూయజ్ కాలువ పడమటి గట్టువైపున వున్న తన స్థానాలపై కాల్పులు జరపటం ద్వారా యుద్ధ విరమణ నిబంధనలను తిరిగి ఉల్లంఘించినట్లు ఇస్రాయెల్ అంతకు ముందు ఆరోపించింది.

ఇది ఐలాన్ వుండగా సూయజ్ కాలువ ప్రాంతంలో వున్న సమితి ప్రతినిధి ఒకరు మాట్లాడుతూ శతఘ్ని గుండ్లువచ్చి యుద్ధ విరమణ హద్దుల వద్ద కాపలావున్న సమితి బలానికి చెందిన ఒక ఫిన్‌లాండ్ సైనికుని సమీపంలో పడ్డాయన్నారు. అయితే ఆ బలానికి చెందిన ఒక ఫిన్‌లాండ్ సైనికుడు

గంటల పంచాంగం

శుభాది సం. కార్తిక శుద్ధ ఏకాదశి 1973 నవంబరు 6 మంగళవారం
శుద్ధ ఏకాదశి రా. 3—13, పూ. భా. తె. 4—06 వర్జ్యం సా. 10-06 ల 11 44 కు.
1973 నవంబరు 7 బుధవారం
శుద్ధ ద్వాదశి రా. 2 21 ఉ. భా. రా. 3-51, వర్జ్యం సా. 1-37 ల 3-12 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938—1972)

ఆంధ్రపత్రిక

ఓడులేయని యోధునిరింన
నకవర యుత్రయమూ తన మదంబునగకుదా
వొరులకు పని పేయుకుడికి
సరాయణము పరమ ధర్మపదములు కెలసి
(మహాభారతము)

శుభాది సం. కార్తిక శుద్ధ ఏకాదశి
మంగళవారం

పశ్చిమాసియా పరిస్థితి

భద్రతామండలి లక్టోబరు 22 తీర్మానాన్ని అరబ్ దేశాలు, ఇస్రాయిల్ తిటువటిట షరతులూ లేకుండా వెంటనే అమోదించడం వల్ల ఉభయపక్షాలు శాంతికి సుముఖంగా మారుతున్నవని, పశ్చిమాసియా సమస్యకు ఒకపరిష్కారం కుదిరనున్నదని ఆశ ఏర్పడింది. కాని, ఆ తీర్మానం ప్రకారం అనంతరం జరుగవలసిన పనులు జరుగక ముందే పరిణామం ఇప్పుడు ఆ ఆశ సన్నగిల్లుతోంది. దీనికి తోడు మొదట్లో ఈ వ్యవహారంలో అసక్తి చూపిన అమెరికా కూడా ఇప్పుడు నిష్పక్షపాతిగా ఉన్నట్లు కనిపిస్తున్నాయి. అటు అరబ్‌దేశాల వైఖరి, ఇటు ఇస్రాయిల్ వైఖరి బీటలిచ్చి ఉద్రిక్తత పెరిగి పోతున్నది. ఇక ఈ పరిస్థితిలో ఈజిప్టు, ఇస్రాయిల్‌ను స్థిరపరించినట్లు పశ్చిమాసియాలో తరిగి మరొక యుద్ధం చెలరేగినా ఆశ్చర్యం లేదు.

శుక్రవారం ఇట్లా మొదటికి రావడానికి ఒక కారణం భద్రతా మండలి తీర్మానం ప్రకారం అక్టోబరు 22వ తేదీనాటికి సైన్యాల ఉపసంహరణ జరుగకపోవడం. అక్టోబరు 22 తరువాతనే ఇస్రాయిల్ సైన్యాలు సూయజ్ దాటి పశ్చిమ తీరాన తమ భూభాగాన్ని అక్రమించుకున్నదని, కనుక 22 దాటి స్థావరాలకు వెళ్ళితీరవలసిందే నని ఈజిప్టు వాదం. అక్టోబరు 22 స్థావరాలెక్కడ అన్నది నిర్ణయించడం కష్టమని, అయినా ఏకపక్షంగా ఇస్రాయిల్ తన సైన్యాలను ఉపసంహరించబోదని, ఈజిప్టు ఇస్రాయిల్‌లు పరస్పరం వ్యవహరించుకొని సర్దుబాట్లతో సైన్యాలను ఉపసంహరించుకోడం మంచిదని ఇస్రాయిల్ వాదం. సూయజ్ పశ్చిమతీరాన తమస్థావరాలనుంచి ఉపసంహరించుకునేదీ లేదు; సర్దుబాట్లు కుదరవని ఈజిప్టు ఇస్రాయిల్ సూచనను తిరస్కరించింది.

ఇక్కడ ఒక్కవిషయం గమనించాలి. ఇస్రాయిల్ సైన్యాలు సూయజ్‌ను దాటి, పశ్చిమ తీరాన్ని ఎప్పుడు చేరినదీ స్పష్టంగా తెలియదు. అడిగాక తమ సైన్యాలు సూయజ్ దాటి పశ్చిమ తీరంలో స్థావరాలు చేపట్టించుకుని, తూర్పు తీరానవల ఈజిప్టులోని సైన్యాన్ని చక్రబంధంలో బిగించడంవల్ల ఈజిప్టు విధిలేక యుద్ధం ఆపిందని ఇస్రాయిల్ నమ్మకం. అప్పుడు పశ్చిమ తీరంనుంచి తమ సైన్యాలను ఉపసంహరిస్తే చక్రబంధం నుంచి బయటపడి ఈజిప్టు సేన తిరిగి తమపై పడవచ్చునని కూడా ఇస్రాయిల్ భయపడుతూ వుండవచ్చు. ఈ పరిస్థితుల్లో అక్టోబరు 22 తరువాతనే సూయజ్ పశ్చిమతీర స్థావరాలను ఇస్రాయిల్ ఆక్రమించుకుని ఉన్నా, సైన్యాలను ఉపసంహరించి సైనిక వ్యూహారీత్యా తనకి అప్పుడు వున్న సదుపాయాన్ని ఇస్రాయిల్ జారవిడుచుకోవడం అంత తేలికగాదు. అందుకే పశ్చిమ తీరంనుంచి తమ సేన వైదొలగాలంటే, ఈజిప్టు సేన కనీసం సూయజ్ దాటి పశ్చిమతీరానికైనా తిరిగి వెళ్లాలని ఇస్రాయిల్ అభిప్రాయ పడుతోంది. ఇందుకు కూడా ఈజిప్టు సుముఖంగా లేదు.

సైన్యాల ఉపసంహరణపై ఏర్పడిన ఈ ప్రతిష్టంభన తొలగించడానికి ఇస్రాయిల్ కిలిసి రావడమేగాదు-అరబ్‌రాజ్యాల ధోరణి మారడంకూడా అవసరం. కొట్టజనాభాగిలిది, విస్తారమైన పరులుండి, అరబ్‌దేశాలన్నీ ఏకమై తమమీద కత్తికట్టడంవల్ల తన ఉనికివిగురించి ఇస్రాయిల్ భయపడటంలో ఆశ్చర్యమేమీలేదు. అటువంటి భయం నిరాధారమని పోమీ ఇవ్వడానికి ఇంతవరకూ అరబ్ దేశాలు సిద్ధంగా లేవు. పైపెచ్చు ఇస్రాయిల్‌తో ఏ స్థాయిలో చర్చలు జరిపినా ఇస్రాయిల్ ఉనికిని గురించి వాళ్లు అవుతుందని అరబ్‌రాజ్యాల సందేహం. ఇస్రాయిల్ ఉనికి శాశ్వతం; దానిని లేకుండా చేయడమన్నది సాధ్యమైనది కాదు అని అరబ్ రాజ్యాలు గ్రహించినప్పుడు పశ్చిమాసియా సమస్య అన్నదే ఉండదు. అరబ్ రాజ్యాలు త్వరగా ఈ యథార్థాన్ని గ్రహించేట్లు చేయడంలో అగ్రరాజ్యాల పాత్ర కుంటుపడి వీలుకాకుండా పోతుంది.

'హిందూలా' రద్దు చేయకపోతే ప్రత్యక్ష చర్య: కేంద్ర ప్రభుత్వానికి ఇ. వి. ఆర్. హెచ్చరిక

తిరువిదాపల్లి, నవంబరు 5: హిందూ ధర్మ శాస్త్రాన్ని (హిందూలా) రద్దు ప్రభుత్వం రద్దుచేయని పక్షంలో తమ పార్టీ ప్రత్యక్ష చర్యకు పూనుకొనగలదని ద్రవిడ కజగం నాయకుడు శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ హెచ్చరించారు.

నిన్న యిక్కడ జరిగిన పేదాపుల సమస్య సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ నాయకర్ "హిందూ ధర్మ శాస్త్రం మన వ్యవస్థను గుర్తించింది. పెద్ద కులాల ప్రజల మధ్య చిన్న కులాల ప్రజల మధ్య నిర్మించబడిన పాటిస్తున్నది. రాజ్యాంగాన్ని దగ్ధం చేయటం ఉత్తరాలు ఈ విషయాలు త్యాగించబడాలి" అని అన్నారు.

ప్రత్యక్ష చర్యకు సంబంధించిన పరిణామాల కార్యక్రమం త్వరలో రూపొందించబడగలదనీ, కేంద్ర ప్రభుత్వ వారాలయాలకు పికెటింగులు, నిరసనదారులు శాసనాలపై రాళ్లు విసరడం వంటివి ఇందులో ఉండగలవని శ్రీ నాయకర్ అన్నారు. రాజీనామా చేసిన మంత్రులు కేంద్రంలో బుజ్జగింపు చేయించుకొని మా పార్టీ పాత్ర నిర్వహించి యిచ్చారు. రాజీనామా చేసిన మంత్రులు కేంద్రంలో బుజ్జగింపు చేయించుకొని మా పార్టీ పాత్ర నిర్వహించి యిచ్చారు. ఈ సమావేశం నిన్న సాయంత్రం ఇక్కడ ముగిసింది.

పి.వి. కాక మరెవరి పేరు ప్రధాని చెప్పినా సమ్మతించేందుకు సమితి సుముఖత

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 5: శాసనసభ కాంగ్రెస్‌పక్షం నాయకుడుగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు కొనసాగరాదని గత సాయంత్రం జరిగిన ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి సభ్యుల యిష్టాగోష్ఠి సమావేశంలో ఘనరుద్ఘాటించబడింది. ఈ విషయంలో గత నెల 5 న సమితి చేసిన తీర్మానం నిన్న పునఃధృవీకరణ చేయబడింది.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు బసలో జరిగిన ఈ సమావేశానికి శ్రీ బి. వి. సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీ సుబ్బారెడ్డి ప్రస్తుత రాజకీయ పరిస్థితి సంబంధలోకనం చేసి సమీపిస్తున్న సమితి ఉపాధ్యక్షులు శ్రీ పి. జనారెడ్డి ఆరు సూత్రాల పథకంపై పాల్గొనిన వివరణలను సభ్యులకి తెలియచేశారు.

సమావేశానంతరం శ్రీ జనారెడ్డి పత్రికలవారితో మాట్లాడుతూ నాయకుని విషయమై సమితి శనివారి నిర్ణయించబోవుని సభ్యులు సోమవారం మధ్యాహ్నం తిరిగి సమావేశం కాగలరని అన్నారు.

సమితి సభ్యులు శ్రీ నరసింహారావు నాయకత్వం కొనసాగరాదనే విషయంలో ఇరవై మందిగానైనవున్నా, మరొక కొత్త నాయకుణ్ణి నిర్ణయించే విషయాన్ని ప్రధానికే వదలి వేయటానికి మొత్తంమీద సుముఖంగా వున్నట్లు తెలుస్తున్నది.

సమితి సభ్యుల్లో చీలికలు వచ్చాయనే వూహాగానాలు నిజం లేదనీ, పదిమందిదాకా ఎలాగూ జారిపోతారని తాము అనుకుంటూనే వున్నామనీ, అలాగే అవతలివర్గంనుండి ఎంత మంది తమ పక్క రాగలరో సోమవారం నాటి మధ్యాహ్నానికి చూడవచ్చునీ శ్రీ జనారెడ్డి ఒక సవాలు విసిరారు.

నిన్నటి సమావేశానికి శాసన సభ్యులు ఆరవైమంది, ఎం. పి. లు నలుగురు, జిల్లా పరిషత్ అధ్యక్షులు తొమ్మిదిమంది, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మరికొందరూ వచ్చారని, సోమవారం మధ్యాహ్నం సమావేశానికి మరికొందరు రాగలరని శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు అన్నారు. సమితిచేసే నిర్ణయాలకు కట్టుబడి వుండగలమని సదిమంది ఎం. ఎల్. సి. లు, అయిదుగురు ఎం. ఎల్. సి. లు ఉత్తరాలు వ్రాశారని కూడ ఆయన వెల్లడించారు.

శ్రీ నరసింహారావు కాకపోతే నాయకత్వానికి మరొక పేరును సూచించి స్పష్టంగా చెప్పగలరా అని ప్రశ్నించగా, శ్రీ జనారెడ్డి "చెబుతాము" అని జవాబిచ్చారు.

ఆంధ్రుల హక్కులు పరిరక్షించబడగలవనే విశ్వాసం కలిగేవరకూ పాటిని పరిరక్షించగల వ్యక్తి నాయకుడుగా ఎన్నిక అయ్యేవరకూ కార్యాచరణ సమితి వుండి తీరుతుందనీ ఈలోపున దాన్ని ఎత్తివేయటం జరుగదనీ సమితి ప్రముఖులొకరు ఉదాటించారు.

నిన్నటి సమావేశంలో కొందరు సమితి ఉనికిపై సందేహాలు నెల్లడించారని తెలుస్తున్నది. నాయకుడుగా తెలంగాణావారే వుండాలనే నిర్ధారణ ఎక్కడ వుందనీ, ఆంధ్రులు ఎందుకు వుండరాదనీ ఒకరు ఒక ప్రశ్న లేవదీసినట్లు కూడ తెలుస్తున్నది. ఆ విషయం తరువాత చూచుకోవచ్చనీ, అప్పటికి తెలంగాణావారిని నాయకుడుగా వుండనిద్దామనీ మిగిలినవారు కొందరు అభిప్రాయ పడినట్లు కూడ తెలియవచ్చింది.

ఇదిలా వుండగా మాజీ ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి అనుచరులు నిన్న మాజీమంత్రి శ్రీ రోండా సూరారెడ్డి గృహంలో సమావేశమై నాయకత్వం విషయంలో తమ వర్గం అనుసరించవలసిన వైఖరిని గురించి చాల సేపు సమాలోచనలు జరిపారు. ఈ సమావేశానికి మాజీమంత్రి శ్రీ చొక్కారావు, మాజీమంత్రి శ్రీ పి. పురుషోత్తమరెడ్డి, శ్రీ జైపాల్‌రెడ్డి, శ్రీ వెంగళ్ళ సత్యనారాయణరావు, శ్రీ కటారి సత్యనారాయణరావు, శ్రీ గంటా కృష్ణమూర్తి తదితరులు హాజరైనారు.

మాజీ ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నాయకుడుగా కొనసాగరాదని ఈ సమావేశం ఏకగ్రీవంగా అభిప్రాయపడిందని తెలుస్తున్నది. శ్రీ నరసింహారావు తక్క మరెవరు నాయకుడుగా వుండాలనే విషయాన్ని ప్రధాని నిర్ణయానికి వదలివేయటానికి కూడ వారు అభిప్రాయపడినట్లు తెలుస్తున్నది.

పోటీ జరిగితే వచ్చే ప్రమాదంలేదు: రావ్: గోపాలరెడ్డి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 4: శాసనసభ పార్టీ నాయకత్వానికి అందరికీ న్యాయం జరిగేటట్లుగా పోటీ జరిగితే కాంగ్రెస్ వాదులు జయాపజయాలను సమానముగా చూడవలసి ఉన్నదని పార్లమెంటు కాంగ్రెస్ సభ్యుడు శ్రీ ఎం. రంగోపాల్ రెడ్డి నిన్న ఒక ప్రకటన చేస్తూ పేర్కొన్నారు.

పోటీదారులు ఎంతమంది ఉన్నా, ఎన్నిక జరగడం తప్పనిసరి అయినా, వచ్చే ప్రమాదం ఏదీ లేదనీ, పరిపూర్ణతను పొందిన మన ప్రజాస్వామ్యంలో, అనేక ఎన్నికలను చూశామనీ ఆయన అన్నారు.

శ్రీ రామలింగరాజు విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 4: అఖిలభారత కాంగ్రెసు సంఘం సభ్యుడు మాజీమంత్రి శ్రీ రుద్రరాజు రామలింగరాజు ఈ క్రింది ప్రకటన చేశారు.

రాష్ట్రశ్రేయస్సు, దేశశ్రేయస్సు దృష్ట్యా రాష్ట్రంలో దిగజారిపోతున్న కాంగ్రెసు పార్టీని దాని నాయకత్వాన్ని బలపరచవలసియున్న ఈ తరుణంలో కొంతమంది వ్యక్తులు తమ స్వప్రయోజనాల కొరకు స్వల్ప విషయములలో తగాదాలు లేవదీసి పార్టీని చిన్నాభిన్నం చేయు ప్రయత్నించడం శోచనీయం. సుమారు ఒక సంవత్సరం నుండి కాంగ్రెసు పార్టీలోను లెజిస్లేచర్ పార్టీ సభ్యులలోను దురదృష్టవశాత్తు తలఎత్తిన అసంతృప్త బలహీనతలను తొలగించుకొని పార్టీని, లెజిస్లేచర్ పార్టీని వ్యక్తిగత రాగద్వేషాలకు చోటీయని విధంగా బలపరచుకొనుట ప్రస్తుత రాష్ట్ర రాజకీయ పరిస్థితులలో కాంగ్రెసువాదులందరి ప్రధాన కర్తవ్యం.

కాంగ్రెసు పార్టీకి ప్రస్తుత సందర్భంలో నాయకత్వం విషయంలో ప్రజల శిక్షణ కలిగిన రాష్ట్ర సమఉజ్జీవతను పరిరక్షణ చేయగలిగిన దక్షత గలిగి కాంగ్రెసు కార్యక్రమము పట్టితో అక్కలు జరపగలిగి ఉదయప్రకాశాలు ప్రజల మన్ననలను పొందగలిగి ప్రజాస్వామ్య పార్టీలయొక్క రాజకీయ కుతంత్రములకు ఎత్తుగడలకు ఎదుర్కొనగల శక్తిసంపన్నులు ఎవరలువా నాయకత్వము కొరకు ముందుకు రావడం అభిలషణీయమే.

పార్టీ నాయకుని/ ఎన్నిక లెజిస్లేచర్ కాంగ్రెసుపార్టీ సభ్యుల మెజారిటీ అభిప్రాయంతో గాని లేదా అభిప్రాయ సేకరణ ద్వారా కాంగ్రెసు అధిష్టానవర్గం నిర్ణయించి ప్రకటించుట ద్వారా అనుశ్రుతంగా వస్తున్న సాంప్రదాయం.

ఇందుకు భిన్నంగా కొంతమంది వ్యక్తులు వ్యక్తిగత రాగ ద్వేషాలకు ప్రధానంగా దృష్టిలో ఉంచుకుని, కొందరు పార్టీ నాయకత్వమునకు అభ్యర్థులుగా ఉండరాదని సత్రికా ముఖంగా ప్రకటనలు చేయుట పార్టీ ప్రతిష్ఠకు ఎంతో నష్టకరము తోడ్పడజాలదు. తప్పు లెన్నువారు తమ తప్పు లెరుగరు కదా! అది వారి పార్టీ క్రమశిక్షణ రాహిత్యానికి స్పష్టమైన నిదర్శనములను దృష్టిలో పెట్టుకొని చేయుచున్నదే కదా!

ఇట్టి వారిని పార్టీ కార్యకర్తలు గర్తించి పార్టీయొక్క సమగ్రత ప్రతిష్ఠ యనునది దీనికు విధంగా తెలజేస్తేగరు పార్టీ సభ్యులు తాము విశ్వసించిన ఏ వ్యక్తినయినా ఎన్నుకొనుట ద్వారాగాని అభిప్రాయ ప్రకటన ద్వారాగాని, ఎన్నుకుంటూ శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి నాయకత్వంలో పార్టీ చూపిన విశ్వాసమునే నిర్ణయించబడినట్లు నాయకులవిట్లు చూపి ఆయనవారే పార్టీ అభిమానమును ప్రజల అభిమానమును పొందగలిగే విధంగా ఎన్నుకోబడిన నాయకుడు కాంగ్రెసు పార్టీ కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు జరిపి సర్వాంగ శోభితమైన మన తెలుగు తల్లిని సర్వప్రయోజనాల కోసం అల్లరిపాలు చేయక రాష్ట్రాన్ని దేశం మొత్తం మీద అగ్రగామిగా నడిపించవలసిన బాధ్యత కాంగ్రెసువాదులందరు స్వీకరించి గత ఎన్నికలలో ప్రజలకు యిచ్చిన నాగ్దానాలు తీర్చే ప్రయత్నం చేయడం మనందరి కర్తవ్యంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

25 న ప్రత్యేక తెలంగాణా మహాసభలు

వరంగల్, నవం 5: ప్రత్యేక తెలంగాణా వాదుల మహాసభ ఈనెల 25 వ తేదిన ఇక్కడ జరుగనున్నది.

ఈ మహాసభకు నిర్వాహక సమితి 26 మంది సభ్యులతో ఒక ఆహ్వానసంఘం ఏర్పాటు చేయబడిందని పార్లమెంటుసభ్యులు శ్రీ ఎస్. బి. గిరి ఒక పత్రికా గోష్ఠిలో వెల్లడించారు. ప్రత్యేక తెలంగాణా ఏర్పాటు, తెలంగాణా ప్రజల సంక్షేమం లక్ష్యంగాగల వారందరూ ఈ సమావేశంలో పాల్గొనవచ్చని ఆయన అన్నారు.

ఆశోక మెహతా, ఎస్. జి. గోరే, పిలూ మోడీ, ఎ. బి. వాజపాయీవంటి జాతీయ నాయకులు ఈ సమావేశానికి ఆహ్వానించ బడగలరని ఆయన వెల్లడించారు.

యు.పి.లో ఎన్నికలకు ముందే కాంగ్రెసుప్రభుత్వం: అక్రమమని జనసంఘం విమర్శ

రాజకోట, నవంబరు 5: వచ్చే శాసనసభ ఎన్నికలలో తమపార్టీ ప్రయోజనాలు కాపాడుకోవడానికి ప్రభుత్వ అధికారాన్ని సాధనంగా చేసుకునే నిమిత్తం కాంగ్రెసుపార్టీ యు.పి.లో అధికారం స్వీకరించాలని తంబాలాసదుతున్నట్లు జనసంఘం కార్యవర్గం ఆరోపించింది.

పర్వరాజకీయాలు కారణంగా రాష్ట్రపతి పాలన ప్రవేశపెట్టగా, ఇప్పుడు ఎన్నికలలో లాభం పొందే ఉద్దేశంతో దానిని ఎత్తివేయడం జరుగుతోందని తీర్మానంలో పేర్కొనబడింది.

రాజకీయ పరిస్థితిపై ఆమోదించిన తీర్మానంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగనున్న సమయంలో కాంగ్రెసు ప్రభుత్వాన్ని అధికారంలో కూర్చోబెట్టడం రాజ్యాంగబద్ధమయిన పద్ధతులను పార్టీ ప్రయోజనాలకోసం దుర్వినియోగపరచడమే కాగలదని విమర్శించబడింది.

తీర్మానంపై విలేకరులకు వివరిస్తూ జనసంఘం ప్రతినిధి ఈ ఎన్నికలలో తమపార్టీ స్వశక్తితోనే పోటీ చేయగలదని, అయితే సర్వ హితంగా ఉండే కొన్ని ఇతరపక్షాలతో సర్దుబాట్లు చేసుకోవడం కొన్నిచోట్ల సంభవమని చెప్పారు. రాష్ట్రంలో తిరిగి కాంగ్రెసు పాలన సాగించడాన్ని నిరసిస్తూ తమపార్టీ తగువిధంగా ఆందోళన సాగిస్తుందని ప్రకటించారు.

ఎన్నికలలో కాంగ్రెసుకు మెజారిటీ రాదని, అయితే జనసంఘం తనబలాన్ని ఇంకా పెంచుకోగలదని మాచించారు. గోధుమవ్యాపారం స్వదేశం మూలంగా రైతులకు ఉత్సాహం నశించిందని, కనుక తమపార్టీకి విజయావకాశాలు హెచ్చుగా కనుపిస్తున్నాయని అన్నారు.

ఒరిస్సా హైకోర్టు ఇటీవల ఇచ్చిన తీర్పు ప్రస్తావిస్తూ అధికార నిరంకుశత్వాన్ని నిరోధించడానికి చట్టబద్ధంగా మార్గాలు లేనందు విధంగా తెలజేస్తేగరు పార్టీ సభ్యులు తాము విశ్వసించిన ఏ వ్యక్తినయినా ఎన్నుకొనుట ద్వారాగాని అభిప్రాయ ప్రకటన ద్వారాగాని, ఎన్నుకుంటూ శ్రీ బ్రహ్మానంద రెడ్డిగారి నాయకత్వంలో పార్టీ చూపిన విశ్వాసమునే నిర్ణయించబడినట్లు నాయకులవిట్లు చూపి ఆయనవారే పార్టీ అభిమానమును ప్రజల అభిమానమును పొందగలిగే విధంగా ఎన్నుకోబడిన నాయకుడు కాంగ్రెసు పార్టీ కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు జరిపి సర్వాంగ శోభితమైన మన తెలుగు తల్లిని స్వప్రయోజనాల కోసం అల్లరిపాలు చేయక రాష్ట్రాన్ని దేశం మొత్తం మీద అగ్రగామిగా నడిపించవలసిన బాధ్యత కాంగ్రెసువాదులందరు స్వీకరించి గత ఎన్నికలలో ప్రజలకు యిచ్చిన నాగ్దానాలు తీర్చే ప్రయత్నం చేయడం మనందరి కర్తవ్యంగా విజ్ఞప్తి చేస్తున్నాను.

తప్పుడు తూకాలవల్ల ప్రజలకు విద్యార్థులకు కలుగుతన్న నష్టం

న్యూఢిల్లీ, నవంబరు 5: అంగళ్ళలో నీపానళి మిఠాయిలను కొనేవారు తాము కొన్న ప్రతి కిలో గ్రాము మిఠాయిలకు సుమారు రు. 1.20 లను నష్టపోతున్నట్టు, వాణిజ్య మంత్రిత్వశాఖ అంచనాను బట్టి తెలుస్తున్నది.

బట్టపెట్టెలో పాలు మిఠాయిలను తూచడంవల్ల, ఈ నష్టం సంభవిస్తున్నది. అట్టపెట్టె బరువు, అమ్మజడి మిఠాయిల బరువులో సదోషంతుకు తక్కువ ఉండదు.

మిఠాయిలు కొనుక్కునేవారికి అట్టపెట్టెలు దక్కితే లంగడి యజమానికి నిడాదికి రు. 36,000 వరకు అదనపు లాభం వస్తున్నదని మంత్రిత్వశాఖ వెలకట్టిన 'తూకాలు, కొలతలు' సంఘం తెల్పింది.

న్యాయ మంత్రిత్వశాఖలోని సంయుక్త కార్యదర్శి శ్రీ ఎస్. కె. మైత్రా ఈ సంఘానికి అధ్యక్షుడు. దొంగ తూకాలు పాఠశాలల, కళాశాలల్లో శాస్త్రవిద్యకు తెరువు కలిగిస్తున్నాయని కూడా ఈ సంఘం తెలియజేసింది.

ఉదాహరణకు ప్రయోగశాలల్లో, పైపెచ్చు విద్యార్థులు ఉపయోగించే మిల్లిగ్రాం తూకపు రాళ్ళు చాలావరకు లావుగా ఉన్నాయని జాతీయ భౌతిక ప్రయోగశాల కనుగొన్నది.

ఇటువంటి తప్పు తూకం రాళ్ళను ఉపయోగించడం వినాశకరమైన ఫలితాలకు దారి తీస్తుందని, కాని ప్రస్తుత చట్టం క్రిందటాటి అమ్మకాన్ని నిరోధించలేదని, తూకాలు, కొలతలల్లో మోసం చేసేవారిని కటినంగా శిక్షించడానికి వీలిచ్చే శాసనాన్ని తీసుకురావాలని సంఘం సూచించింది.

జాతీయ ఆస్పత్రి వైద్యుల మహాసభ

బెంగుళూరు, నవంబరు 5(ప్ర): రేపటినుండి 9 వ తేదీ వరకు ఇక్కడ జరిగే జాతీయ ఆస్పత్రి వైద్యుల మహాసభలోను, ఆస్పత్రి పరికరాలు, మందుల ప్రదర్శనలోను దేశ నలుమూలలనుండి 500 మంది నిపుణులు పాల్గొంటున్నారు. (స్వ. వి.)

కాంగ్రెసులో మిజో యూనియన్ పార్టీ విలీనం

ఐజాల్, నవంబరు 5: మిజోరం పాలక పక్షమైన మిజో యూనియన్ కాంగ్రెస్‌లో విలీనం కావాలని నిశ్చయించింది.

నిన్న ఇక్కడ సమాప్తమైన మిజో యూనియన్‌పార్టీ రెండురోజుల ప్రత్యేక సమావేశంలో ఈ నిర్ణయం తీసుకోబడింది.

ఈ విలీనంవల్ల మిజోరంలో నెలకొని వున్న రాజకీయ వాతావరణం ఏర్పడుతుందనీ, వివిధ వర్గాల ప్రజల మధ్య సుస్థిరత అనగానాన పెంపొందగలదనీ మిజో యూనియన్ అధ్యక్షుడు శ్రీ సత్రాంగ ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

తిరుపతిలో టాక్సీ రేట్ల హెచ్చింపు

తిరుమల, నవంబరు 5: పెట్రోలు ధర పెరిగినందున, మొన్నటినుండి తిరుపతిలో టాక్సీరేట్లు పెంచారు.

ఇదివరకు తిరుపతినుండి తిరుమలకు ఒక మనిషికి రు. 3 ల చొప్పున టాక్సీవాళ్ళు తీసుకునేవారు. ప్రస్తుతం యీ చార్జీని రు. 5 లకు పెంచారు.

టిరోసెస్ ధర తీటరుకు 28 పైసల చొప్పున పెంచినందున పేద తరగతి ప్రజలు కష్టపడుతున్నారు. ప్రతి రోజూ ఏదో ఒక విధంగా పెరిగిపోతున్నదని, యిప్పటి కిరసనాయిల్ ధర చూస్తే, కిరసిన్ ప్రజలకు సప్లయి చెప్పినంటివారికు వాడుకోవలసిందేనని మధ్యతరగతి ప్రజలు అంటున్నారు.

బస్సు చార్జీలు పెంచేందుకు టి. టి. డి. నాలు యింకా నిర్ణయించలేదు. అయితే టాక్సీల చార్జీల హెచ్చింపును త్వరలోనే ప్రకటిస్తే రవి అధికార వర్గాలవాలు చెబుతున్నారు. (స్వ. వి.)

శ్రీ కె. కేశవరావుకి పి. హెచ్. డి. డిగ్రీ

హైదరాబాదు, నవంబరు 5: గణిత శాస్త్రంలో పి.హెచ్.డి. డిగ్రీకి 'ఫ్లూయిడ్ స్ట్రెస్ సిద్ధాంతంలోని క్లైనిమిటిక్స్‌కు సంబంధించిన అంశాలపై పరిశోధనా వ్యాసాన్ని సమర్పించిన శ్రీ కె. కేశవరావు ఉస్మానియా విశ్వవిద్యాలయపు డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ (పి. హెచ్. డి.) డిగ్రీకి అర్హులుగా ప్రకటింపబడింది.

పాట్నాలో అఖిలభారత ముస్లిం విద్యా మహాసభ

పాట్నా, నవంబరు 5 చతర్థ అఖిల భారత ముస్లిం విద్యా మహాసభ ఈ నెల 16 వ తేదీ నుండి 18 వ తేదీ వరకు ఇక్కడ మద్రాసుకు చెందిన వ్యాయమూర్తి శ్రీ బి. ఆషీర్ అహ్మద్ అధ్యక్షతన జరుగుతుంది.

మహాసభకు షేక్ అబ్దుల్లా ప్రారంభోత్సవం జరుపుతారు.

మా ఊరి సమస్య

వంతెనల సమస్య

(10 రూ.లు బహుమతి పొందిన లేఖ)

మా గ్రామంలో రహదారులు లేవు. రోడ్డు చేరాలంటే మధ్య రెండు పెద్ద కాలవలు వున్నాయి. ఒక కాలువపై వేసిన కర్రవంతెన కొట్టుకుని పోయింది. రెండవ కాలువపై వంతెన దిమ్మలవరకూ వేశారు— నిలిచిపోయింది.

కూనపరెడ్డి నరసింహారావు, చెన్నూరు బందరు (తా), కృ.జి.

బెంచీల కొరత

మా వూళ్లో హైస్కూలు పెట్టి 5 సం.లు అయినా, అందులో 300 మంది విద్యార్థులున్నా బెంచీలు లేవు చాపలు మాత్రమే కూర్చోవాలి.

గుజ్జుఅప్పలనారాయణరెడ్డి, కుమిలి, పయాపూనాపాటి రేగ, చీమిలి (తా), విశాఖ (జిల్లా).

సుందరకాండ

యామినీకుల ఏప్రసాదాభిప్రాయములు

శివ సర్గ

మణిం దత్వా తత స్సీతా
హనుమంత మథాబ్రవీత్
అభిజ్ఞాన మభిజ్ఞాత
మేత ద్రామస్య తత్త్వతః I
మణిం దృష్ట్వా తు రామో హి
త్రయాణాం సంస్మరిష్యతి
పితా జనన్యా సమం చ
రాజ్ఞా దశరథేన చ 2

సీతాదేవి తన శిరోమణిని హనుమంతుని కిచ్చి ఇలా అన్నది. ఇది నా భర్తకి ఎంతో నమ్మదగిన ఆనవాలవుతుంది. దీనిని చూడగానే ఆయనకి మాతల్లి, మా తండ్రి మా మామగారు మా అత్తగారు నా జ్ఞాపకానికి వస్తారు. కారణం చెప్తాను విను.

నా వివాహ సమయంలో ఈ మణిని మా తల్లి, మా తండ్రి ద్వారా నన్నప్పగింత పెట్టినట్లు శిరోభూషణముగా మామామగారి కిచ్చింది. ఆయన వరుడైన నా పతికి కిచ్చి నా తలలో కట్టించారు. ఈ కారణం వల్ల శిరోరత్నాన్ని చూడగానే శ్రీరాముడికి ఆ విషయం జ్ఞాపకం వస్తుంది...

(ఈ సందర్భములో ఒక్కొక్క వ్యాఖ్యాత ఒక్కొక్క విధంగా వ్రాయడం గమనించ వలసి వున్నది.

వివాహ సమయములో మా తల్లి యీ మణిని మా మామగారి సన్నిధిని నాకు శిరోభూషణముగా కట్టింది—అని ఒకరు,

వివాహ కాలములో మా తల్లి చేతి నుంచి 'మా తండ్రి తీసుకుని మామామగారి చేతిలో ఉంచి 'ఇది శిరోభూషణముగా మా పిల్లకి ఇస్తున్నాము'— అన్నారు. అని ఒకరు,

పాణిగ్రహణ సమయములో మాతల్లి తండ్రులు శిరోభూషణముగా ఈమణిని శిరోమణిగా వా కిచ్చారు. కనుక నా ముగ్ధుర్నీ యీ రత్నాన్ని చూడగానే రాముడు తల్చుకుంటాడు — అని ఒకరున్నూ— వ్రాశారు. ఈ వ్రాత గోవింద రాజీయం—దీనిలో 'రాజ్ఞో దశరథస్య చ' మహారాజు దశరథుణ్ణి స్మరించడం— అనేది లేకుండా పోయింది. అచ్చి తల్లి తండ్రులు ఇచ్చారు. తాను (సీత) గ్రహించింది— యీ ముగురే వస్తారు. దశరథ స్మరణ లేకపోవడం శ్లోకానికి విరుద్ధం కనుక గోవిందరాజ వ్రాత సప్రమాణంగా లేదని చెప్పవలసి వస్తుంది.

మణిని ఇచ్చిన తల్లినీ, ముందుస్త మామ గారినీ, తలచి ధరించిన మన్నూ ఒక్కసారి రాముడు జ్ఞాపకం తెచ్చుకుంటాడని చెప్పడం నా ఉద్దేశములో సమంజసంగా ఉంటుంది. యీలాగు చెప్తేనే సమన్వయం కుదురుతుందని నేనుకుంటున్నాను. తెలిసిన పెద్దలు ఎవరేనా సముచిత పద్ధతిని నిర్ణయించి చెప్తే గ్రహిస్తాను. అనవాలిక ఈ విషయం కూడా ప్రమాణమే కదా!

శ్రీ 'తల్లి'—అంటే తండ్రి—జనకుడు కూడా వస్తాడు. కనుకనే యీ సుందరకాండలోనే గరిక పుట్టలో హనుమంతు డిచ్చిన యీ శిరోమణిని తీసుకుని రాముడు

'మణిరత్న మిదం దత్తం
వైదేహ్యా శ్వశురేణ మే
వధూకాలే తథా బద్ధ
మధికం మూర్ధ్ని శోభతే'

'వివాహ సమయంలో యీ మణిని మా మామ గారితో ఇచ్చాడు. ఇది తలలో ధరించింది నీవు. ఎంతో శోభిస్తూ ఉంటుంది—' అని అన్నాడు.)

(స

వేలము/అమ్మకము

తేదీ 14—11—73 తేదీన ఇ.ఎస్.ఐ. & పి.ఎస్.డి., జి.ఎ.సి., తిరువియంబాడి ఉదయం 9 గంటలకున్ను, తేదీ 21—11—73 నాడు మెకానికల్ & జనరల్ స్టోరు డిపో, అశోకపురం, సైదాబాద్ వద్ద నున్ను రేపు 28—11—73 నాడు సి.ఎస్.డి., సెంబూరు, దక్షిణ రైల్వే యున్నున్ను ఫెర్రస్ & నాన్‌ఫెర్రస్ (స్క్రాపు, తాజా కటింగులు, పనికి రాని రోలింగు స్టాకు వగైరాలు కంగ్రెసుతో & కంపెనీ, మద్రాసు—1 (ఫోన్ : 21276) వారిచే బహిరంగ వేలములో విక్రయింపబడును.

మిషనరీ

"మోడీ"నుండి ఎగుమతికి దగిన వర్కుషాపు యంత్రములు కేతులు, (డిల్లింగ్‌లు, వెల్డింగ్ (లాన్సుఫార్మర్లు, (గ్రైండరు, షేపరు, స్టాంపింగ్‌లు) (పింటింగ్ (ప్రెసులు, పాపిలు, యంత్రము కొనండి. పరిశ్రమండియాలంటూ వెలాది యంత్రములు పనిచేయుచున్నవి. దీనుండు హోమ్ సరసమైన ధరలు, వందలాది యంత్రములు సంసిద్ధముగా నున్నవి. మా సారూపాలకు విచ్చేయండి. సంతృప్తి చెందండి. "వెస్ట్ ఎరైడ్ పనతులుబూడా వెంటనే లభించును 28/3, పోస్టుఆఫీసువీధి, మద్రాసు—1.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
సాంకేతిక విద్యాశాఖ
ప్రవేశమునకు నోటీసు

I. 1973—74 విద్యా సంవత్సరమునందు కాకినాడ మరియు గుంటూరులందు గల స్త్రీల ప్రభుత్వ పాలిటెక్నిక్‌లో ఖాళీగావున్న యీ క్రింద వివరింపబడిన కోర్సులలో ప్రవేశము పొందుటకై యీ యేడాది ఆంధ్రా యూనివర్శిటీవారిచే నడుపబడిన మెట్రిక్యులేషన్ పరీక్షయందు ఉత్తీర్ణులైన బమ్మంజల్లా లోని ద్రాక్షారామం ప్రాంతము మరియు నల్లొండ జిల్లాలోని ముష్టగూడ ప్రాంతములలో నివసించు ఆంధ్ర ప్రాంతమునకు చెందిన స్త్రీ అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడుచున్నవి.

కాకినాడ స్త్రీల ప్రభుత్వ పాలిటెక్నిక్.
1. ఎలెక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగు నందు లైసెన్సియేట్.
2. సివిల్ ఇంజనీరింగునందు లైసెన్సియేట్.
3. ఆర్కిటెక్చరల్ అసిస్టెంట్‌షిప్ (ఎల్.ఎ.ఎ.) యందు లైసెన్సియేట్.
4. కమ్యూనియల్ ప్రాక్టిస్‌నందు డిప్లొమా కోర్సు.
5. ఫార్మసీయందు డిప్లొమా కోర్సు.

గుంటూరు స్త్రీల ప్రభుత్వ పాలిటెక్నిక్.
1. డ్రెస్ మేకింగు మరియు కాస్ట్యూమ్ డిజైన్ నందు డిప్లొమా కోర్సు.
2. కమ్యూనియల్ ప్రాక్టిస్‌నందు డిప్లొమా కోర్సు.
3. ఎలెక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్‌నందు లైసెన్సియేట్.

కమ్యూనియల్ ప్రాక్టిస్ మరియు ఫార్మసీ డిప్లొమా కోర్సులు రెండు యేండ్ల కాల పరిమితి గలవి. మిగిలిన కోర్సులన్నియు మూడు యేండ్ల కాల పరిమితిగల కోర్సులు. డ్రెస్—మేకింగు మరియు కాస్ట్యూమ్ డిజైన్ డిప్లొమాకోర్సు ఒకదానికై ఒకటి ఆధారపడు విధముగా రెండు కోర్సులుగా విభజింపబడినవి. అనగా కట్టింగ్ అండ్ టెయిలరింగునందు 2 యేండ్ల కాల వ్యవధిగల సర్టిఫికేటు కోర్సు మరియు ఒక యేడాది కాల వ్యవధిగల డ్రెస్ మేకింగు మరియు కాస్ట్యూమ్ డిజైన్ డిప్లొమా కోర్సు. కాబట్టి డ్రెస్ మేకింగు మరియు కాస్ట్యూమ్ డిజైన్ డిప్లొమా కోర్సునందు ప్రవేశము పొంద అభ్యర్థులు — మూడవ యేడాది కుందు వారు చదువు సాగించుట నిర్బంధము గాదనియు, డ్రెస్ మేకింగు మరియు కాస్ట్యూమ్ డిజైన్‌నందు డిప్లొమా పొందగోరు అభ్యర్థులు మాత్రమే, కట్టింగు మరియు టెయిలరింగునందు రెండవ యేడాది అంతములో సర్టిఫికేటు కోర్సు నందు ఉత్తీర్ణులైన తరువాత కొనసాగించవచ్చునని తెలియజేయబడెదరు.

II. 1) ఎలెక్ట్రికల్ కమ్యూనికేషన్ ఇంజనీరింగునందున్ను, సివిల్ ఇంజనీరింగునందున్ను లైసెన్సియేట్ కోర్సులలో ప్రవేశము పొందగోరు అభ్యర్థులున్ను మరియు ఆర్కిటెక్చరల్ అసిస్టెంట్‌షిప్‌నందు లైసెన్సియేట్ కోర్సునందు ప్రవేశము పొందగోరు అభ్యర్థులున్ను తమ ఎస్.ఎస్.ఎల్.సి. పరీక్షను కాంపోజిట్ మేథమేటిక్స్‌లో ఉత్తీర్ణులై యుండవలెను. లేదా మెట్రిక్యులేషన్‌ను అప్షనల్ మేథమేటిక్స్‌లో ఉత్తీర్ణులై యుండవలెను. (ఇంటిగ్రేటెడ్ స్కీమ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (పకారము (కొత్త X వ తరగతి) సి కాంపోజిట్ మేథమేటిక్సులో గాని లేక ఇందుకు సమానముగా (ప్రభుత్వముచే గుర్తించిన మరియేదైనా పరీక్షయందుగాని ఉత్తీర్ణులై యుండవలెను. అర్హతనిచ్చు పరీక్షను (హెచ్.ఎస్.సి., ఎస్.ఎస్.ఎల్.సి., లేక X వ తరగతి పబ్లిక్ పరీక్షను) జనరల్ మేథమేటిక్సులో ఉత్తీర్ణులైనవారు కూడా సివిల్ ఇంజనీరింగ్ లైసెన్సియేట్ కోర్సు మరియు ఆర్కిటెక్చరల్ అసిస్టెంట్‌షిప్పులందు— కాంపోజిట్ మేథమేటిక్సులో అర్హత నిచ్చు పరీక్ష యందు ఉత్తీర్ణులైన అభ్యర్థులు తగిన సంఖ్యలో దరఖాస్తు చేయని యెడల— (ప్రవేశము ఇవ్వబడెదరు.

ii) కమర్షియల్ ప్రాక్టిస్ డిప్లొమా కోర్సునందు (ప్రవేశము పొందగోరు అభ్యర్థులు ఎస్.ఎస్.ఎల్.సి. లేక మెట్రిక్యులేషన్ లేక ఎస్.ఎస్.సి. (కొత్త X వ తరగతి పబ్లిక్ ఎగ్జామినేషన్ ఇంటిగ్రేటెడ్ స్కీమ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (పకారం లేక వానికి సమానమైన మరియేదైనా పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను.

iii) ఫార్మసీ డిప్లొమా కోర్సునందు (ప్రవేశము పొందగోరు అభ్యర్థులు ఎస్.ఎస్.ఎల్.సి. లేక మెట్రిక్యులేషన్ లేక హెచ్.ఎస్.సి. పరీక్షగాని లేక ఎస్.ఎస్.సి., (కొత్త X వ తరగతి) పబ్లిక్ పరీక్షను ఇంటిగ్రేటెడ్ స్కీమ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (పకారముగాని లేక యిందుకు సమానమైన మరియేదైన ఒక పరీక్షగాని సైన్సు మరియు మేథమేటిక్సులో ఉత్తీర్ణులై యుండవలెను.

iv) పి.యు.సి. లేక 2 యేండ్ల ఇంటర్మీడియేట్ పరీక్ష లేక యిందుకు సమానము అయినదిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే గుర్తింపబడిన మరియేదైనా పరీక్ష లో మేథమేటిక్సు మరియు ఫిజికల్ సైన్సులలో ఒకే దఫాలో ఉత్తీర్ణులైన వారు— వారు యీ కోర్సునందు (ప్రవేశము పొందుటకు అర్హతనిచ్చు పరీక్షను (ఎస్.ఎస్.ఎల్.సి. / హెచ్.ఎస్.సి. / మెట్రిక్యులేషన్ / ఎస్.ఎస్.సి. లేక అందుకు సమాన పరీక్ష) విభాగములుగా ఉత్తీర్ణులైనా కూడా— యీ కోర్సునందు (ప్రవేశము పొందుటకు అర్హతగలవారుగా భావింపబడెదరు. వారి (ప్రవేశము— వారు మేథమేటిక్సు మరియు ఫిజికల్ సైన్సులందు పి.యు.సి. లేక ఇంటర్మీడియేట్ లేక అందుకు సమానమైన పరీక్షయందు పొందిన మార్కులు పిదిలోకూడా వారికి అర్హతనిచ్చు పరీక్షలో వారు సోషల్ స్టడీస్‌నందు పొందిన మార్కులు (పాతిపదికగా— క్రమబద్ధము చేయబడును.

v) డ్రెస్ మేకింగు మరియు కాస్ట్యూమ్ డిజైన్: అభ్యర్థులు ఎస్.ఎస్.ఎల్.సి., లేక హెచ్.ఎస్.సి. లేక ఇంటిగ్రేటెడ్ స్కీమ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (పకారము (కొత్త X వ తరగతి లేక అందుకు సమానమైన పరీక్షయందు ఉత్తీర్ణులై యుండవలెను.

vi) అర్హతనిచ్చు పరీక్షయందు అన్ని సబ్జక్టులకు ఒకే దఫా కూర్చొని, వాని పరిపూర్ణతనిచ్చు పరీక్షలో ఒకే దఫా ఉత్తీర్ణులైన అభ్యర్థులు మాత్రమే యీ కోర్సులకు (ప్రవేశము పొందుటకు అర్హులు. అయితే యీ పరీక్షలు డ్రెస్‌మేకింగు అండ్ కాస్ట్యూమ్ డిజైన్ కోర్సునందు (ప్రవేశము పొందుటకు వర్తింపదు. ఈ కోర్సులో (ప్రవేశమునకు అర్హతనిచ్చు పరీక్షను విడి విడిగా పరీక్షలయినా కూడా వారికి (ప్రవేశము— ఒకే దఫా అర్హతనిచ్చు పరీక్షయందు ఉత్తీర్ణులైనవారు లభించని యెడల— ఇవ్వబడును.

III. లభించగల మొత్తము సీట్లలో 18 % షెడ్యూల్డు కులములు మరియు షెడ్యూల్డు తెగల వారికిన్నీ, 25 % వెనుకబడిన తరగతులవారికిన్నీ కేటాయింపబడినవి.

IV. ఈ కోర్సులకు ట్యూషన్ ఫీజు లేదు. ఈ కోర్సునందు (ప్రవేశము పొందిన అభ్యర్థులలో 30 % నకు పెరల్— కమ్ హిందు స్కాలర్‌షిప్పులు ఇవ్వబడెదరు. ఇది విద్యార్థి ఒకరికి నెలకు రు. 40 వంతున యేడాదిలో పది నెలల కాలము ఇవ్వబడును.

V. పై రెండు సంస్థలలో (ప్రవేశము పొందుటకు సంబంధించిన దరఖాస్తు ఫారములు ఆయా (ప్రభుత్వ పాలిటెక్నిక్ (ప్రిన్సిపాల్ నుండి ఫారము ఒకటికి రు. 1 వంతున (ప్రిన్సిపాల్ వారి ఆఫీసు కౌంటరు వద్ద చెల్లించి పొందవచ్చును. లేదా తేదీ 1—10—1973 న దరఖాస్తులు (ప్రిన్సిపాల్‌కు చెల్లించబడునట్లు పొందిన (క్రాస్డ్ పోస్టల్ ఆర్డరు మరియు స్వంత అడ్రసున్న 75 పైసల విలువగల పోస్టల్ స్టాంపులు అంటించి కవరున్నూ నింపి పొందవచ్చును. రిజిస్ట్రేషన్‌కుగాను ఫీజు వసూలు చేయబడదు.

VI. ఇతర వివరములు యేవైనా కావలసియున్నయెడల, అభ్యర్థులు ఆయా (ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల (ప్రిన్సిపాల్లు సంప్రదింప వచ్చును. (క్రమముగా భర్తీచేయబడిన దరఖాస్తులన్ని ఆయా స్త్రీల (ప్రభుత్వ పాలిటెక్నిక్‌ల (ప్రిన్సిపాల్సుకు తేది 15—11—1973 వరకు మించకుండా చేరవలెను.

హైదరాబాద్, హైదరాబాద్.
రిజిస్ట్రార్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యుకేషన్
ఆంధ్రప్రదేశ్ : హైదరాబాద్

ఇజీవలి యుద్ధంలో ఈజిప్టు పెచేయు: ఇస్రాయల్ అంగీకారం

టెల్ అవీవ్, నవంబరు 4 : ఇటీవలి యుద్ధంలో ఈజిప్టు పైచేయి కాగలిగిందన్న విషయాన్ని ఇస్రాయల్ ఉన్నత సైనికాధికారులలో ఒకరైన మేజర్ జనరల్ పిరియల్ పరాగ్ అంగీకరించారు.

ఇటీవల రాజకీయవాదిగా మారిన జనరల్ షరాన్, యుద్ధంలో పనిచేయటంకోసం పిలుపబడ్డారు. ఈ యుద్ధంలో ఈజిప్టు సైనిక, రాజకీయ (ప్రయోజనాలను రెండవదీ సాధించిందని ఇస్రాయిల్ సైనికవర్గాల సమావేశంలో నిన్న జరిగిన గోష్ఠిలో వెల్లడించారు.

సైనిక వ్యవస్థలో మార్పులు తెచ్చినట్లు ఇస్రాయల్ యిప్పటికీ అపాయంలో ఉన్నదని జనరల్ షరాన్ అన్నారు. జనరల్ షరాన్, నిత్యవాద (ప్రతిపక్ష వర్గం ఒకదానిని యిటీవల ఏర్పాటు చేసివున్నారు.

రాజకీయంగా ఈజిప్టు సాధించిన లాభాలు యింకా పెద్దవిగా వున్నట్లు కనిపిస్తుందనీ, ఇస్రాయల్ యిప్పుడు తాత్కాలిక అర్థిక యిబ్బందులకు లోనయినా యిదివరకటికంటె హెచ్చు బలాలను సన్నద్ధంగా పుంచుకోవలసి వుంటుందని ఆయన చెప్పారు.

ఆల్జీరియా, సిరియా అధ్యక్షుల చర్చలు

ఆల్జీరియా అధ్యక్షుడు హౌరీబౌమెడీన్ సిరియా అధ్యక్షుడు హఫీజ్ అల్ అస్సాద్, డామస్కస్‌లోని అధ్యక్ష భవనంలో సమావేశమై, మధ్యప్రాచ్యంలో తాజాపరిణామాలను గురించి చర్చలు జరిపారు. ఇటీవలి అరబ్ ఇస్రాయిల్ యుద్ధాన్ని పురస్కరికముకొని యిక మీదట అనుసరించవలసిన విధానాన్ని గురించి గూడా వీరు పరిశీలించారని అధికార వర్గాల వారు తెలియజేశారు.

యుద్ధంలో సంభవించిన నష్ట, ప్రాణ నష్టాలను గురించి సిరియా అధ్యక్షుడు ఆల్జీరియా అధ్యక్షునికి వివరంగా చెప్పారని యీ వర్గాలవారు తెలిపారు.

ఇస్రాయల్‌తో మళ్లీ యుద్ధం
సాదత్ హెచ్చరిక

కైరో, నవంబరు 4: ఖుర్రతాపంబరి తీర్మానంలో పేర్కొనబడిన విధంగా అక్టోబర్ 22 నాటి హద్దులకు ఇస్రాయల్ వెళ్లకపోతే ఇస్రాయల్ మరికొన్ని నిస్సారని ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్‌సాదత్ సోవియట్ నాయకులకు చెప్పినట్లు స్థానిక అరబ్ జాతీయ వార్తాపత్రిక 'అల్ అహ్రమ్' నేడు (ప్రకటించింది.

శుక్రవారంనాడు సోవియట్ (ప్రధాన దివ్యదిక్కాంగమంత్రి (శ్రీ వాసిలీకుజ్నెట్సోవ్‌కు అందజేసిన ఒక సందేశంలో శ్రీ సాదత్ యీ హెచ్చరిక చేశారని, కైరోనుంచి అందిన సమాచారాన్ని ఉదహరిస్తూ యీ పత్రిక సోమవారాన్ని ఉదహరించింది.

(శ్రీ మజ్జిత్సోవ్, శుక్రవారంనాడు కువైత్, సౌదీ అరేబియాల పర్యటనమను తిరిగి వచ్చిన వెంటనే, అధ్యక్షుడు సాదత్ ఆయనతో సమాలోచనలు జరిపారు.

సౌదీ అరేబియాలో గడాఫీ రహస్య చర్చలు

ఇది యిలా వుండగా లిబియా అధినేత ఎం. గడాఫీ, ఫైజల్ రాజుతో రహస్య సమాలోచనల నిమిత్తం నేడు సౌదీ అరేబియాకు వెళ్లనున్నారని బీరూట్‌కు అందిన వర్తమానాన్నిబట్టి తెలియ వచ్చింది.

కర్నల్ గడాఫీ, సౌదీ అరేబియానుంచి ఇంకా వెడతారని బీరూట్ పత్రిక అల్ అన్వర్ వెల్లడించింది.

ఈజిప్టు నుంచి నిన్న సిరియా వెళ్లిన లిబియా అధ్యక్షుడు హౌరీ బవుమెడీన్, సిరియా అధ్యక్షుడు హాఫిజ్ అస్సాద్‌తో చర్చలు జరిపిన అనంతరం నేడు డమాస్కస్ నుంచి బయలుదేరి వెళ్లారు.

పర్షియన్ బవుమెడీన్ అధ్యక్షుడు అస్సాద్ పాస్టర్‌బకర్‌తో సరులుకుగాను బరాక్ చేరుకున్నాడని తరువాత ఒక (ప్రకటనజరిగింది. జనరల్ బకర్ నేడు చేసి, ఈజిప్టు, వెళ్లి దలిపినట్లు, తెలుస్తున్నది.

డమాస్కస్‌లో సోవియట్ మంత్రి

సోవియట్ ఉప విదేశాంగ మంత్రి శ్రీ వాసిలీ కుజ్నెట్సోవ్, సిరియా విదేశాంగమంత్రి అబ్దుల్ హలీమ్ ఖద్దామ్‌లతో నేడు మొదటి పరుసటి చర్చలు జరిపారని డమాస్కస్‌లో ఒక (ప్రకటన జరిగింది.

కైరోలో నాలుగు రోజుల అనంతరం శ్రీ కుజ్నెట్సోవ్ నిన్న డమాస్కస్ చేరుకున్నారు.

సక్షలెటు నాయకుని లొంగుబాటు

క్విలన్, నవంబరు 4: సక్షలెటు నాయకుడు (శ్రీ ఫిలిప్ వి. (ప్రసాద్ నిన్న మాజీ (ప్రధానమంత్రి పి.కె. వాండర్ బిజ్ల్ తో సహా ఇరువురు కొరకు పోలీసుల ఎదుట లొంగిపోయారు. పోలీసుల్ని నైరోబీ నుంచి కిసుము పట్టణానికి తీసుకువచ్చారు. వీరిపై (ప్రధాన హైకోర్టు యావజ్జీవ కారాగారశిక్ష విధించి వున్నది.

పి.పి.యే ముఖ్యమంత్రిగా కొనసాగాలి: రాష్ట్ర కాంగ్రెసు సోషలిస్టు (ప్రకటన తీర్మానం

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 5: రాష్ట్రంలో సామ్యవాద ఆర్థికవ్యవస్థ ఆశయాలను సిద్ధింపచేయడానికి, క్షీణిస్తున్న ఆర్థిక, సాంఘిక పరిస్థితులలో, సామాన్య (ప్రజల ఆశలను నెరవేర్చడానికి శాసనసభ కాంగ్రెసు పక్షనాయకుడుగా శ్రీ పి.వి.నరసింహారావు కొనసాగాలని గట్టిగా కోరుతూ ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు సోషలిస్టు (పంచు సరిగుభ్య సమావేశం నిన్న ఒక తీర్మానం చేసింది.

(పంచు సమావేశాన్ని నిన్న ఉదయం శాసన సభ్యుల నూతనవసతి గృహంలో మాజీమంత్రి శ్రీ జి.రాజారాం అధ్యక్షతన జరిగింది.

ఆరుసూత్రాల పథకాన్ని కాంగ్రెసువాదులు, ఇతర నాయకులు ఆమోదించడంతో రాష్ట్రంలో సోషలిస్టు విధానాలను పకడ్బందీగా అమలు చేయగల సుస్థిర (ప్రభుత్వం కోసం సామాన్య (ప్రజలు ఎదురుచూస్తున్నారని ఆ తీర్మానంలో వివరించారు.

పేర్కొనదగిన ఉద్యమాన్ని నెలకొల్పించిన స్ఫూర్తి (ప్రయోజనకర్తలు, (ప్రతిపక్షాలు త్రించాయని ఆరోపించారు అభ్యుదయ విధానాలను అవలంబించే శ్రీ పి.వి.నరసింహారావు (ప్రధాని (శ్రీమతి ఇందిరాగాంధి (ప్రతిపక్షాలకు కొమ్మవారణంగావడంలో ఆశ్చర్యం లేదని ఈ సమావేశంలో ఒక తీర్మానంలో వివరించింది.

శాసనసభ కాంగ్రెసుపక్ష నాయకుని మార్పు అంటే అవిశ్వాస తీర్మానం (ప్రతిపాదించడం (ప్రజాస్వామ్యం విధానమని, అయితే ఈ శక్తులకు అట్టిబాట శోభనందువల్ల, దొడ్డిదారిద్వారా తమ యత్నాన్ని నెరవేర్చుకోడానికి అధిపీఠాన్ని పర్యాన్ని పట్టి డి చేసు న్నారని ఆ తీర్మానంలో నిర్వచించారు.

ఈ సమావేశానికి సర్వశ్రీ పి.జగన్నాథరావు (ఉపరాష్ట్రపతి) టి.వెంకట్రామయ్య, ఎ. చక్రధర్, టి.కె.ఆర్. శర్మ, రాటకొండ నరసింహారెడ్డి, ఎల్.నారాయణ (ఎం.ఎల్.ఎ.), టి. గోవిందసింగ్ (ఎం.ఎల్.సి.), ఎం.పద్మనాభం, పుణ్యతులసీదాస్(ఎం.ఎల్.ఎ.) కాట్రగడ్డ రాజగోపాలరావు, సి.హెచ్.కాశయ్య (ఎం.ఎల్.ఎ.), ఎం. (శీనివాసరావు (ఎం.ఎల్.ఎ.), వి. రాజేశ్వరరావు (ఎం.ఎల్.ఎ.), పి.ఇ. నరసింహారావు (ఎం.ఎల్.సి.) (ప్రభృతులు హాజరయ్యారు.

నాయకుని నిర్ణయం బాధ్యత: ప్రధానికి వదలాలనే భావానికి బలం

(ఆంధ్రపత్రిక (ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 5: భారత (ప్రభుత్వ పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి (శ్రీ కొత్తరఘురామయ్య రెడ్డి (ప్రభుత్వ అతిథిగృహంలో ఇవాళ రోజంతా అనేకమంది ఆంధ్ర, తెలంగాణ నాయకులు, శాసన సభ్యుల, పార్లమెంటు సభ్యుల అభిప్రాయాలను తెలుసుకున్నారు

కాంగ్రెసు నాయకుని నియమించేవ్యవహారం (ప్రధానమంత్రి (శీమతి ఇందిరాగాంధికి వదిలి పెట్టాలనే భావం అన్ని వర్గాలలో (క్రమంగా బలపడుతున్నట్టు కనిపిస్తున్నది.

ఇవాళ అయన్ను కలుసుకున్న వారిలో మాజీముఖ్యమంత్రి (శీ పి. వి. నరసింహారావు, మాజీ మంత్రులు సర్వశ్రీ జి. చొక్కారావు, పి. జనిరెడ్డి, హయగ్రీవాచారి, నూర్రీరాజు, కె. గోపాలనాయుడు, ఆనెం వెంకట రెడ్డి, మందలి వెంకటకృష్ణారావు, భట్టం (శీరామమూర్తి, సి. హెచ్. దేవానందరావు, పి. నరసారెడ్డి, వున్నారు. మాజీమంత్రులే (శ్రమిలజయప్రద నిన్నటి అయనను కలుసుకున్నారు. ఇవాళ శ్రీ రఘురామయ్యను కలుసుకున్నవారిలో పార్లమెంటుసభ్యులు సర్వశ్రీ వెనిగళ్ల సత్యనారాయణరావు, కె.ఎల్.ఎన్. (ప్రసాద్, కె.పార్థసారథి, పెండేకంటి వెంకట సుబ్బయ్య, ఎం. రాంగోపాలరెడ్డి, మాగంటి అంజిబాబు, శ్రీమతి టి. లక్ష్మీరాజమ్మ శ్రీ పి. వెంకటరావు, మున్నగు అనేకమంది శాసన సభ్యులు వున్నారు.

ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితి అధ్యక్షుడు (శ్రీ బి. వి. సుబ్బారెడ్డి, ఉపాధ్యక్షుడు (శ్రీ పి. జనిరెడ్డి, యువాల ఉదయం నుంచి ఆంధ్ర (ప్రదేశ్ శాసన సభ కాంగ్రెస్ పక్ష నాయకుని ఎన్నికవిషయంలో అనేకమంది అభిప్రాయాలు తెలుసుకున్నారు. మాజీమంత్రులు (శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు, (శ్రీ కిలారి గోపాల నాయుడు, రాజా (శ్రీ సాగి నూర్యనారాయణ రాజు, (శ్రీ మూర్తిరాజు, (శ్రీ చల్లా సుబ్బరాయుడు, (శ్రీ డి. ముసుస్వామి, (శ్రీ బత్తిన సుబ్బారావు (ప్రభృతులతో వారు మాట్లాడారు.

సమితి వర్గాలలో మాజీ ముఖ్యమంత్రి (శీ పి.వి. నరసింహారావు నాయకుడుగా కొనసాగకూడదు— అనేటటువంటి అభిప్రాయం స్పష్టంగా వ్యక్తమవుతోంది. సమితిలోని 85 మంది శాసన సభ్యులలో దాదాపు ఎనిమిదిమంది దాకా జారుకున్నారని సమితి నాయకులే అంగీకరిస్తున్నారు.

సమితి వర్గాలలో (శీ నరసింహారావు స్థానంలో (శీ జలగం వెంగళరావు నాయకుడుగా వస్తే బాగుంటుందని కొందరు, (శీ నూకలరామచంద్రారెడ్డి నాయకుడైతే బాగుంటుందని మరికొందరు భావిస్తున్నారు. ఏదిఏమైనా (ప్రధానమంత్రి (శీమతి ఇందిరాగాంధికి నాయకుని నిర్ణయభారం వప్పగించడం మంచిదనే భావం రోజురోజుకు వారిలో (ప్రబలమవుతోంది.

అనేకమంది జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, జిల్లా పరిషత్ అధ్యక్షులు, (శీ సుబ్బారెడ్డిని, (శీ జనిరెడ్డిని యువాళ కలుసుకున్నారు.

910 మంది పాక్ యుద్ధ ఖైదీలు పంపివేత

అమృతసర్, నవంబరు 4: ఇద్దరు ఆఫీసర్లతోసహా 910 మంది పాక్ యుద్ధఖైదీలను ఇవాళ భారతదేశం స్వదేశానికి పంపింది. వీరితో కలిపి ఇప్పటివరకు 17,048 మంది పాక్ యుద్ధఖైదీలు పాకిస్తాన్‌కు భారతదేశంఅప్పగించింది.

నైజీరియాలో 94 శాతం హెచ్చింపు

లాగోస్, నవంబర్ 5: నైజీరియా తన మిడి మరుగుదలను దాదాపు 94 శాతం హెచ్చించినట్లు రాత్రి ఒక (ప్రకటన జరిగింది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
అటవీశాఖ (ప్రకటన
రాజంపేట పారెస్టు డివిజన్

ఎండు మూలముగా యావన్మందికి తెలియజేయుచు మేమనగా రాజంపేట పారెస్టు డివిజనుకు సంబంధించిన టూత్ ఆకులు (బీడి ఆకులు) దూనిమ్ము 1974 వ సంవత్సరమునకుగాను బహిరంగముగా రాజంపేట ఎర్రచందనం డిపో ఆవరణములో (రైల్వే స్టేషను దగ్గర) 19—11—73 తారీకు నగల 11 గంటలు నుండి వేలం వేయ వేయబడును. వివరములకు రాజంపేట డివిజన్ పారెస్టు ఆఫీసరు వారిని లేదా డివిజన్‌లోని రేంజి ఆఫీసర్లను గాని నేరుగా లేక పోస్టు ద్వారా గాని సంప్రదించవచ్చును.

(సం) పి. హెచ్. లక్ష్మీపతి,
డివిజనల్ పారెస్టు ఆఫీసరు,
రాజంపేట.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
టిన్ షెండరు నోటీసు 8/73
తేది 20—10—73 నకు 11 వ సవరణ నోటీసు

నెం: 8/73 తేది 4—9—73 టిన్ షెండరు నోటీసునందు (1) మ్యుత్తవు సింగిల్ లేన్ క్యారేజ్ వేసు కే. ఎం. 362.40 నుండి 395.00 వరకు గల బి.సి.సి. రోడ్డు (95 5 మైలు నుండి 115/5 మైలు వరకు గల కర్నూలు — బెంగుళూరు సెక్షన్) ఎస్. హెచ్. 7 రోడ్ మరియు కే. ఎం. 428.889 నుండి 445.09 వరకు గల బి.సి.సి. రోడ్ (మైలు 137 నుండి 147 వరకు గల కర్నూలు—బెంగుళూరు సెక్షన్) ఎస్. హెచ్. 7 రోడ్డు బలము చేయకుండా వెడల్పు చేయుటకు పిలువబడిన టెండరు ఫారములు అందుకొనబడు ఆఖరు తేదీని 5—12—73 వరకున్ను టెండరు షెడ్యూళ్లు కొరకు దరఖాస్తులు అందుకొనబడు ఆఖర తేదీ 21—11—1973 వరకున్ను టెండరు షెడ్యూళ్ల అరీ తేదీలు 28—11—1973 మరియు 29—11—1973 వరకున్ను పొడిగించడ మైనది.

ఈ నెం: 8 73 తేది 4—9—73 గల టిన్ టెండరు నోటీసు తాలూకు ఇతర షరతులు మార్పులేక యదాతథంగా వుండగలవు.

టి. అచ్యుతరామయ్య,
చీఫ్ ఇంజనీరు,
(నేషనల్ హైవేస్ & అడ్మినిస్ట్రేషన్)
పి.డబ్ల్యు.డి. (ఆర్.&బి.) ఎర్రమంజిల్,
హైదరాబాద్—ఏ. పి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము
రహదార్ల — భవనముల శాఖ

సూపరింటెండింగు యింజనీరు, జాతీయ రహదార్లు వర్కులు వారి కార్యాలయము, విశాఖపట్నం—2.

టెండరు నోటీసు నెం. 8/D4/73 తేది 16—10—73

ఈ క్రింది తెలుపబడిన పనులకు 1, 2 మరియు 3వ తరగతిపైన రిజిస్టర్డ్ కంట్రాక్టర్ల వద్దనుండి పేరుపొందిన ఫర్ములు నుండి సీలువేసిన టెండరు ఫారమ్సు కాంట్రాక్టు పద్ధతిపై రహదార్లు— భవనముల శాఖ సూపరింటెండింగు ఇంజనీరువారి ఆఫీసునందు తేది: 22—11—73 మధ్యాహ్నము 3 గంటలువరకు తీసుకొనబడును. మరియు అదేరోజున మధ్యాహ్నము 3—30 గంటలకు టెండర్లు తెరువబడును.

వరుస నెం.	పని పేరు	(ప్రథమ దరావతు సొమ్ము	టెండరు షెడ్యూళ్ల కొరకు దరఖాస్తు ఫారము	టెండరు షెడ్యూళ్ల అమ్మే తేదీ	పని పూర్తి చేయుటకు నిర్ణయించిన కాలము
1.	విజయవాడ—విశాఖపట్నము, జాతీయ రహదారిలో కి.మీ. 234/2, 4 మరియు 235/2 కి.మీ 242/6 నుండి 244/4 మరియు 245/4 నుండి 246/2 వరకు (ప్రత్యేక మరమ్మత్తులు చేయుట అనగా బి. టి. వేరింగ్ కోట్ మరియు సీలింగ్‌కోట్ వేయుట.	రు. 2700/—	రు. రు. (ఆర్&బి) నేషనల్ హైవేస్ డివిజన్ తుని	రు. 51.50	3 నెలలు
2.	విజయవాడ—విశాఖపట్నము, జాతీయ జాతీయ రహదారి. కి.మీ 336/2 నుండి 339 వరకు (ప్రత్యేక మరమ్మత్తులు చేయుట అనగా బి. టి. వేరింగ్ కోట్ మరియు సీలింగ్ కోట్ వేయుట.	1700/—	రు. రు. (ఆర్&బి) నేషనల్ హైవేస్ డివిజన్ తుని	51.50	3 నెలలు
3.	విజయవాడ — విశాఖపట్నము జాతీయ రహదారిలో కి.మీ. 349/2, నుంచి 350/0 మరియు కి.మీ. 352/0 నుండి 354/0 వరకు (ప్రత్యేక మరమ్మత్తు చేయుట అనగా బి. టి. వేరింగ్ కోట్ వేయుట, మరియు సీలింగ్ కోట్ వేయుట.	1600/—	రు. రు. (ఆర్&బి) నేషనల్ హైవేస్ డివిజన్ తుని	51.50	3 నెలలు

టెండరుఫారములకొరకు దరఖాస్తులను సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి) నేషనల్ హైవేస్ వర్కులు, విశాఖపట్నము వారికి టెండరు షెడ్యూళ్ళ అరీదును పి.డబ్ల్యు.డి. III ఒ.ఆర్. అను పద్దునకు పైన తెలియపరచిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ & బి) కాతాకు చెల్లించిన చలానాతో జతపరిచి రిజిస్ట్రేషన్ బుజువుతోనూ 14—11—73 తేదీకి సంపవలయును.

టెండరు షెడ్యూళ్ళ తేది 16—11—73 నుండి తే. 19—11—73వ వరకు సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్ అండ్ బి) నేషనల్ హైవేస్ వర్కులు, విశాఖపట్నము వారి ఆఫీసులో పొందవచ్చును.

ఏ కారణము లేకుండగానే ఏ ఒక్కటిగాని, అన్ని టెండర్లుగాని రద్దు పరచుటకు సూపరింటెండింగు ఇంజనీరు (ఆర్&బి) నేషనల్ హైవేస్ వర్కులు, విశాఖపట్నము వారికి కలదు.

పైన ఉదహరించిన 3 పనులలో మొత్తమునకు చలానాయే కాక మరియు కంట్రాక్టరు ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) తుని వారిపేర మీద తెలిసిన పనులకు వరుసగా రు. 1770, రు. 1120 మరియు రు. 1040 లకు పోనీ ధరావతు సొమ్ము విషయమై బ్యాంకు గ్యారంటీ తీసుకొని పైనుదహరించిన చలానాతో జతపరుచవలయును.

షెడ్యూళ్ళ అరీదు ఎట్టివరిస్థితులలోను వ

పి.వి.కి కార్యాచరణ సమితి సభ్యుల్లో కొందరి మద్దతు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి.)

హైదరాబాద్, నవంబరు 5: మాజీముఖ్యమంత్రి శ్రీ పి. వి. నరసింహారావు నాయకత్వాన్ని సమర్థిస్తూ ఆంధ్ర కాంగ్రెస్ కార్యాచరణ సమితికి చెందిన 9 మంది శాసన సభ, శాసనమండలి సభ్యులు నిన్న మధ్యాహ్నం ఒక సంయుక్త ప్రకటన చేశారు.

ఆరు సూత్రాల పథకాన్ని ఆమోదించాక, ఆంధ్ర కాంగ్రెసు కార్యాచరణ సమితి పని పూర్తి అయిందని, రాష్ట్ర సమగ్రతను పరిరక్షించే ఆ తీర్మానము ఆమోదింపబడ్డాక సమితి రద్దుఅయినట్లేనని వారు తమ సంయుక్త ప్రకటనలో వివరించారు.

ఈ ప్రకటనపై సర్వశ్రీ ఎన్. వి. జనార్దనరావు, (ఎం.ఎల్.సి.), కె. రాములు (ఎం.ఎల్.ఏ.), గెడ్డం నరహరిక్ష్మి, (ఎం.ఎల్.ఏ), పై. నారాయణస్వామి (ఎం. ఎల్. సి), ఎం. మల్లప్ప (ఎం. ఎల్. ఏ.), జె. తిప్పా స్వామి, (ఎం. ఎల్. ఏ.), డి. సత్యనారాయణ రెడ్డి (ఎం. ఎల్. ఏ.), శ్రీమతి డి. బానుతిలకమ్ (ఎం. ఎల్. ఏ.), శ్రీమతి ఎస్. జీవరత్నం, వాయుడు, (ఎం. ఎల్. ఏ.) సంతకాలుచేశారు.

రాష్ట్ర నాయకత్వముగూర్చి సమితి తరపున శ్రీ పి. జనారెడ్డి విడుదల చేసినతీర్మానం సరి అయినది కాదని వారు వివరించారు. శ్రీ నరసింహారావును నాయకుడుగా గుర్తించలేదని చెప్పే సమితి తీర్మానము ఎవరో కొందరు పార్లమెంటు సభ్యులు, జిల్లాపరిషత్ అధ్యక్షులు చేసినదని వారు పేర్కొన్నారు. సమితి సమావేశము నాయిదా పడ్డాక, పెక్కుమంది శాసనసభ్యులు రాజధానినుండి వెళ్లిపోయిన తరువాత ఆ తీర్మానము విడుదల చేయబడిందని వారు చెప్పారు.

ఆంధ్రప్రజలకు శ్రీ నరసింహారావు కోపకారకులు కారని, ప్రజలను మోసం చేసి, అధికారము కోసము పరుగులెత్తుతున్న యీ మాజీ మంత్రులే కోపకారకులని వారు ఆరోపించారు.

ఎం. టి. రాజు ప్రకటన

ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు కార్యాచరణ సమితిలో సభ్యుడుగా యిక కొనసాగడం వల్ల ఆంధ్రుల శ్రేయస్సుకై కృషిచేయలేమని భావిస్తున్నట్లు పార్లమెంటు సభ్యుడు శ్రీ ఎం. టి. రాజు నేడొక ప్రకటన చేశారు.

"ఆరు సూత్రాల పథకంపై వివరణను వరిశీలించేందుకు, మా నైజరిని ప్రజలకు వివరించేందుకు గాను ఆంధ్ర రాష్ట్రకాంగ్రెస్ కార్యాచరణ సమితి సర్వ సభ్య సమావేశాన్ని ఏర్పాటు చేయడమని సమితి అధ్యక్షుని కోరాను. ఆరుసూత్రాల పథకంపై జరగు తేదీ సమావేశానికి కాంగ్రెసు అధ్యక్షులే ఏర్పాట్లు చేస్తున్నా, నా విజ్ఞప్తిని కార్యాచరణ సమితి అధ్యక్షులు అనుమతించకపోతడం విచారకరం. కాంగ్రెసు అధ్యక్షుల ముందు ఆంధ్రుల అభిప్రాయాన్ని గట్టిగా తెలియ జేసేందుకు గాను తన సభ్యుల నుండీ అధికారమును కోరే విధి నిర్వహణలో విఫలమైనందుకు కార్యాచరణసమితి క్షమింపబడదు. ఈ పరిస్థితులలో సమితిలో సభ్యుడుగా కొన సాగడం ఆంధ్రుల శ్రేయస్సుకై కృషిచేసినట్లుండదని భావిస్తున్నాను' అని శ్రీ రాజు తన ప్రకటనలో విశదంచేశారు.

6 సూత్రాల పథకంపై ప్రజాభిప్రాయ సేకరణ

డా. శర్మ కోరికపై శ్రీ చక్రపాణి పర్యటన

తిరుమల, నవంబరు 4: ఆరు సూత్రాల పథకంపై ఆంధ్రప్రాంతం ప్రజల అభిప్రాయాన్ని తెలుసుకోవలసిందిగా కాంగ్రెస్ అధ్యక్షులు డా. శంకర్ దయాల్ శర్మ తనను కోరారని, అందుచేత తాను గతవారం సర్కారు జిల్లాలలో పర్యటించామని, యిప్పుడు రాయలసీమ జిల్లాలలోపర్యటిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ ఉన్నతాధికార సంఘ సభ్యుడు శ్రీ ఎ. చక్రపాణి మొన్న యిక్కడ చెప్పారు.

తాము పర్యటించిన జిల్లాలలో అన్ని వర్గాల ప్రజలు, కాంగ్రెసు వారు ఆరుసూత్రాల పథకాన్ని పూర్తిగా అంగీకరిస్తున్నారని ఆయన చెప్పారు. (స్వ. వి.)

చిత్తూరుజిల్లా కాంగ్రెస్ కార్యకర్తల ఆమోదం

చిత్తూరు, నవంబరు 3: ఆరుసూత్రాల పథకాన్ని ఏకగ్రీవంగా ఆమోదిస్తూ చిత్తూరు జిల్లా కాంగ్రెసు కార్యకర్తల సమావేశం తీర్మానించింది.

ఈ సమావేశానికి హాజరైన శ్రీ ఎ. చక్రపాణి యీ పథకాన్ని అంగీకరించి బాగా ప్రచారం చేయాలని కోరారు. జిల్లాపరిషత్ అధ్యక్షుడు శ్రీ వి. రామస్వామి రెడ్డి యీ పథకం వలన మనకు న్యాయం జరుగుతుందని పెద్దలు భావించారని, గనుక మనము దీనిని అంగీకరించాలని అన్నారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షురాలు శ్రీమతి ఆర్. రత్నాబాయ్ శ్రీనివాసరావు ఆరు సూత్రాల పథకాన్ని వివరించారు.

జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ ఎ. మాణిక్యం హరిజనులకు, బలహీన వర్గాలకు జరుగుతున్న అన్యాయాలను వివరించి, వారికి న్యాయం చేకూర్చాలన్నారు.

శ్రీయుతులు బాలప్ప, ఘటికావలపతి రాజు, బక్‌పల్లి సుందరం, సి. వి. సిద్ధయ్య మూర్తి, డా. సి. ఎం. కృష్ణ ప్రసంగించారు. (స్వ. వి.)

శ్రీకాకుళంజిల్లాలో 2లారీల గంజాయి స్వాధీనం:

పోలీసులపై డ్రయివర్ కాల్పులు; పరారీకి యత్నం

శ్రీకాకుళం నవంబరు 3: నవంబరు మొదటి తేదీ ఉదయం పది గంటల వేళ ఇచ్ఛాపురంనుండి శ్రీకాకుళం వైపు గంజాయి తీసుకువెళుతున్నారనే అనుమానంపై రెండు లారీలను సోంపేట పోలీసులు అటకాయించారు. వాటిని సోంపేట పోలీసుస్టేషనుకు తీసుకువెళ్లారు. ఆ లారీలను తనికీ చేస్తుండగా ఒక లారీ డ్రయివరు తన లారీని ముందుకు నడుపుకుపోయాడు. పోలీసులు లారీ వెంట పడ్డారు. ఆ డ్రయివరు పోలీసులపై రివాల్వరుతో కాల్పులు జరిపి లారీలో ముందుకు పోయాడు.

సోంపేటనుంచి వేరొక సమాచారంపై టెక్కలి ఇన్‌స్పెక్టర్ రోడ్డుపై ఆటకాయించారు. అయితే అక్కడనుంచి కూడా ఆ లారీ బలవంతంగా ముందుకు దూసుకు పోబ్బుద్ధి మళ్లయపుట్టి వైపు వెళ్లింది. టెక్కలి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మళ్లపుట్టి పోలీసులకు విషయం తెలియజేశారు. లారీని వెన్నాడారు. మళ్లపుట్టి వద్ద లారీని ఎలుపుదల చేశారు. లారీలోని ఇద్దరిని పట్టుకున్నారు. లారీలో 206 బస్తాల మీద గంజాయి ఉంది. బస్తా 30 కిలోగ్రాముల బరువు ఉంది. లారీ డ్రయివరు దగ్గర ఒక రివాల్వరు కూడా ఉంది. కాశీబుగ్గ డి. ఎస్. పి. శ్రీ ధర్మారెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు. లారీలోని ఇద్దరి పేరులు అజిత్‌సింగ్ మహారాజసింగ్ అని వారు డార్జిలింగ్‌కు చెందినవారని తెలుస్తున్నది, వారిని పోలీసులు విచారిస్తున్నారు.

దర్యాప్తు పర్యవేక్షణ కోసం అదనపు పోలీసు సూపరింటెండెంట్ శ్రీ పి. అవంతి శ్రీనివాస్ పాటాహాటి సోంపేట వెళ్లారు. స్వ.వి.

చిరుతను చంపటంలో సి.ఆర్.పి. వారి సహాయం

(ప్రత్యేక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు3: నిన్న రైతులకు అలవాలమైన నల్గొండజిల్లా పోతారం పటూరు గ్రామంలో పట్టుదీసి, చిన్న కొండలు వాటిలో వున్న ఒక కుగ్రామం.

నిన్నటి పొద్దుకు ఆ గ్రామస్థులు అలవాటు ప్రకారం, ఇటీవల వారు కొన్నాళ్ల పాటు కంటికి కునుకెరగరు. దీనికి నిన్న రైతు భయం కారణంకాదు. నరభక్షణకు అలవాటు పడిన ఒక చిరుత వారి గ్రామానికి సమీపంగా సంచరించటం మొదలు పెట్టింది.

భీకరంగా కన్పించే ఈ చిరుత ప్రక్కనే వున్న అడవులలోనుండి దారితప్పి ఈ గ్రామ ప్రాంతానికి వచ్చినట్లు కన్పిస్తుంది. మొత్తం ఆరుగురు గ్రామస్థులు దీని బారికి గురయి దారుణంగా గాయపడ్డారు. నిన్నపోయి రైతు గ్రామస్థులు పగలు గూడా ఇండ్లలో మండి కదిలేవారుకాదు. ఇక రాత్రి అనేది వారికి ఒక భయంకర అనుభవంగా మారింది. కొందరు పూరుగదిలి దూరప్రాంతాలలో తలదాచుకున్నారు.

ఆప్రాంతంలో మామూలుగా గస్తీ తిరిగే 45వ కేంద్రదళపు పోలీసుదళం అక్టోబరు 5వ తేదీన ఆగ్రామం వచ్చింది. గ్రామ సర్పంచ్, కొందరు గ్రామస్థులు వారికి తమ గోడు చెప్పుకున్నారు.

చిరుతను వేటాడటానికి తాను చేయగలిగిన దంతా చేస్తానని దళం కమాండరు గ్రామస్థులకు హామీ ఇచ్చాడు. తమదళంలో ఒకవిభాగంవారిని గ్రామంలోనూ, చుట్టుప్రక్కలా వెంటనే కాపలాకు నియమించాడు. ఆరాత్రి మామూలుగా చిరుతగ్రామంలో చొరబడి ఆహారం కోసం ఒక చిన్నగుడిసెపై దాడి చేసింది. గుడిసెలోనివారు తీవ్రహడావుడి పెట్టిన కేకలువిని లాన్స్‌నాయక్ అమరజీత్ సింగ్ వెంటనే అక్కడికి పరిగెతి చిరుతను కాల్చి వేశాడు.

చిరుత మరణించిందని తెలిసి గ్రామస్థులు తేలికగా వూపిరి పీల్చుకొనగలిగారు. ఆనరభక్షకి నుండి కాపాడినందుకు వారు సి. ఆర్. పి. వారికి కృతజ్ఞతలు తెలిపారు.

తీవ్రవాదులచే రెండు వెదురు లారీల దహనం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబరు 4: ఖమ్మం జిల్లాలో పాల్వంచకు తూర్పుగా 16 మైళ్ల లోని గంగారాం సమీపంలో కొత్తగూడెం—దమ్మపేట రోడ్డుపై గత బుధవారం ఐదుగురు సాయుధులైన తీవ్రవాదులు వెదుళ్లు తీసుకపోతున్న రెండు లారీలను అటకాయించి, ఆ లారీలకు నిప్పు అంటించారు.

సిర్పూరు పేపరు మిల్స్‌కు చెందిన ఆ రెండు లారీలు వెదుళ్లతో సహా కాలిపోయాయని యిక్కడకు అందిన అధికార నివేదికను బట్టి తెలుస్తున్నది.

తీవ్రవాదులకు పార్టీ నిధులు యివ్వడానికి సిర్పూర్ పేపరు మిల్స్ నిరాకరించినదని, అందుచేత తీవ్రవాదులు లారీల డ్రైవర్లు, క్లీనర్లను నిర్బంధంలోకి తీసుకొని లారీలను తగులబెట్టారని, లారీలు పూర్తిగా కాలిపోయిన తరువాత తీవ్రవాదులు అడవుల్లోకి తప్పించుకపోయారని తెలుస్తున్నది.

పాగలపల్లి, అన్నపరెడ్డిపల్లి, పుసుకుంట, నర్సాపురగూడెంలలోని పోలీసుస్టేషన్‌లను యీ విషయమై హెచ్చరించి, తీవ్రవాదులను పట్టుకునేందుకు ఆ చుట్టుప్రక్కలవున్న అడవులను గాలించవలసిందిగా ఆదేశాలు యివ్వడం జరిగింది.

చమురు విత్తుల అధికోత్పత్తికి పెద్ద పెట్టున కృషి అవసరం

హైదరాబాదు, నవంబరు 5: చమురు విత్తుల ఉత్పత్తి అధికంగా జరిగేట్లుచూసేందుకుగాను పెద్ద పెట్టున సమన్వయ పద్ధతిలో కృషి జరగాలని ప్రభుత్వ వ్యవసాయ పథక వ్యవస్థ ఇందుకు అనుగుణంగా రూపొందించాలని చమురు పరిశ్రమ—వాణిజ్య విషయాల కేంద్ర సంస్థ అధ్యక్షులు శ్రీ సి. వి. మారివాలా సూచించారు.

అత్యాధునిక శాస్త్రీయ పద్ధతుల ద్వారా వ్యవసాయ కార్యకలాపాలు సాగించడం అవసరమని చెప్పారు.

అఖిలభారత సూనెవిత్తుల— సూనెల వాణిజ్య పరిశ్రమల సమావేశానికి అధ్యక్షత వహిస్తూ గత సీజనులో వేరుశనగపంట 5 లక్షల టన్నుల మేరకు తగ్గిందని పైగా సకాలంలో వంటనూనెలు దిగుమతి చేసుకోలేదని, అందువలన వాటికి కొరత ఏర్పడి ధర విపరీతంగా పెరిగి సామాజికంగా అశాంతికి దారితీసిందని ఆయన వివరించారు.

కర్నూలు జిల్లాలో 30వేల టన్నుల ధాన్యం సేకరణకు నిర్ణయం

కర్నూలు, నవంబరు 4: కర్నూలుజిల్లాలో ఖరీఫ్ పంట దిగుబడి నుండి 30 వేల టన్నుల ధాన్యం సేకరించాలని నిర్ణయించబడినదని జిల్లా కలెక్టరు శ్రీ టి. ఎన్. ఆర్. రావు చెప్పారు.

రైతుల నుండి, మిల్లర్ల నుండి ధాన్యం తెవే సేకరణ జరుగుతుందని, మిల్లర్లనుండి 50 శాతం ధాన్యం సేకరించడం జరుగుతుందని భూకమతాలను బట్టి రైతుల నుండి ధాన్యం సేకరించడం జరుగుతుందని ఆయన చెప్పారు.

ఆయుధాలతో సహా ఇద్దరు అతివాదుల అరెసు

హైదరాబాద్, నవంబరు 4: గంగారం గ్రామంలోని నరసింహులతోపు వద్ద గత బుధవారం ఇద్దరు అతివాదులను వరంగల్ జిల్లాకు చెందిన పోలీసుదళం అరెస్టు చేసింది.

వీరివద్దనుండి ఒక తుపాకిని, పార్టీ సాహిత్యం, ఒక నాటుబాంబును సంచిని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు. అరెస్టు చేయబడినవారి పేర్లు : చిల్లజ [illegible] ఉరఫ్ రాఘవ, వానం చంద్రయ్య ఉరఫ్ భీమన్న.

మరో ముగ్గురు అతివాదులు చిక్కకుండా పారిపోయారని పోలీసు ప్రధాన కార్యాలయం తెల్పింది. ఏటూరునగరం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

అదోని మున్సిపల్ స్కూలు టీచర సహకార గృహ నిర్మాణ సంఘం

ఆదోని, నవంబరు 4: స్థానిక మున్సిపల్ స్కూలు టీచర్ల సహకార గృహనిర్మాణ సంఘానికి కో—ఆపరేటివ్ డిప్యూటి రిజిస్ట్రార్ శ్రీ రామచంద్రయ్య ప్రారంభోత్సవం జరిపారు. సభకు శ్రీ విట్టాకృష్ణప్ప అధ్యక్షత వహించారు. శ్రీ వై. సీతారామశర్మ స్వాగతం చెప్పారు. శ్రీ ఆర్. త్రయంబకరావు ముఖ్య అతిథులను పరిచయం చేశారు.

మున్సిపల్ కమీషనరు శ్రీ ఎం. భాస్కరరావు సొసైటీ సభ్యులకు ప్లాసుమంజూరు చేయడంలోను, యితర సాంకేతిక సహాయం విషయంలోను తోడ్పడుతామన్నారు. సొసైటి కార్యదర్శి శ్రీ జి. గోవిందరెడ్డి వందన సమర్పణ చేశారు. (స్వ. వి.)

చంద్రగిరి సమితి ఉపాధ్యాయుల విజ్ఞప్తి

చంద్రగిరి, నవంబరు 4: 1970 జనవరి 28 తరువాత ఉద్యోగ సాధక కేంద్రాల ద్వారా జిల్లా పరిషత్‌లలోను, సమితులలోను ఉద్యోగాలుపొంది, జిల్లా సెలెక్షన్ కమిటీలు ఏర్పడునాటికి సర్వీసులోవున్న ఉపాధ్యాయు లందరిని డి. ఎస్. సి. ప్యానల్‌లో చేర్చి, వారి సర్వీసులను క్రమబద్ధం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతూ చంద్రగిరి సమితి ఉపాధ్యాయ సంఘం కార్యవర్గ సమావేశం తీర్మానించింది.

ఇటీవల తిరుపతిలో శ్రీ ఎం. కోదండపాణిరెడ్డి అధ్యక్షతన జరిగిన యీ సమావేశం, ఉపాధ్యాయుల కోర్కెలను పురస్కరించుకొని తీర్మానాలు చేసింది. కార్యదర్శి శ్రీ ఆర్. బాలసుబ్రహ్మణ్యం ప్రసంగించారు.

ఓజిలిలో హరిజన దినోత్సవం

గూడూరు, నవంబరు4: ఓజిలి గ్రామంలో హరిజన దినోత్సవం జరిపారు. సభకు సర్పంచ్ శ్రీ లక్ష్మీనరసారెడ్డి అధ్యక్షత వహించగా బహుమతులు నందారు. శ్రీ కె. శ్రీనివాసరావు, శ్రీమతి బాలాంబ, శ్రీ సుబహ్మణ్ ఖాన్ ప్రసంగించారు.

Printed and Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras—1. Editor: S. Radhakrishna.

మోలాని మణులు

మోజీవిత విజయాలకు మోలాని ఆకర్షణశక్తివి, దివ్యదృష్టి, హిప్నటిజం, హిప్నాటిజంలను, 'మానసిక శక్తులు' అనేపుస్తకం చదివి సాధించండి. వాటి సిద్ధికి అన్నివివరాలతోను, అనేకదేశాల నిపుణుల సాధనరహస్యాలెన్నో అందున్నాయి. రాబోయే చెడు లేక అదృష్టం ఎలాసూచించబడుతుంది? దృష్టిదోషం, దుష్ట పిశాచ, చేతబడులనుంచి తప్పించుకొనే మార్గాలు, యింకామీకుపయోగించే అనేక మహాత్తరవిషయాలున్న యీపుస్తకం పోస్టు ఖర్చులతోసహా రూ. 6-50 మాత్రమే. దేశసేవప్రచురణలు, అశోక నగరు, ఏలూరు. ఆంధ్రకువాళ్లే వి.పి. పోస్టుద్వారా మీకోపుస్తకంపంపుతాము.

రేపటితరం తిరుగుబాటు!

స్వార్థంకోసం విద్యార్థులను
వాడుకునే నాయకులారా!
పదవులు మీకు కావాలా?
చదువులు మీకు పోవాలా?









శ్రీగౌతమి పిక్చర్స్
వాడేవేడు

ప్రతి పంట వెండి కురుస్తుంది
ప్రథమం నుంచీ దాన్ని కీటక దాడుల
నుంచి రక్షిస్తే!



మీ ప్రతి పంటను రక్షించండి
సీబా వారి క్రిమి సంహారక మందులు వాడండి

డిమెక్రాన్ 100 నువక్రాన్ 40 నువాన్ 100 ఇసి

పేనుబంక, పచ్చనల్లి, ముడుతపురుగు, ఎర్రనల్లి, తెల్ల-ఈగ, కాయతొలుచు పురుగు వంటి చీడ పురుగుల్ని హతమారుస్తాయి.

డిమెక్రాన్ 100 మీ ప్రతి పంటను ఎలా రక్షిస్తుంది?
డిమెక్రాన్ వృక్షకణాలోకి చొచ్చుకు పోతుంది, అందువలన వర్షానికి కడిగి వేయబడదు. అది 10/12 రోజుల పాటు మొక్కలో నిలిచి యుండగలదు. ఆకాలంలో పేనుబంక, పచ్చనల్లి, ముడుతపురుగు, ఎర్రనల్లి, తెల్ల ఈగ వంటి రసము పీల్చు పురుగులు మొక్కల రసము పీల్చునపుడు అవి డిమెక్రాన్‌చే చంపబడతాయి.

డిమెక్రాన్ 100 తక్కువ ఖర్చుతో దీర్ఘకాల రక్షణ:
డిమెక్రాన్ మందు సాంద్రత గలది. దాని ఫలితం దీర్ఘకాలం ఉండగలదు. మిగతా క్రిమి సంహారక మందులకన్నా డిమెక్రాన్ కేవలం ఎకరానికి 1/8 లేక 1/2 మోతాదు సరిపోతుంది. ఈ విధంగా దీనితో తక్కువ ఖర్చు అవుతుంది. మీకు కావలసినదల్లా డిమెక్రాన్‌తో కలుపుటకు నీళ్లు మాత్రమే. ఇది మొక్క పెరుగుదలలో గూడా సహాయ పడుతుంది.

నువక్రాన్ 40 మీ ప్రతి పంటను ఎలా రక్షిస్తుంది?
నువక్రాన్ 40 స్పర్శక మరియు తాత్త్విక క్రిమి సంహారక మందు. అది రెండు విధాల పని చేస్తుంది.
నువక్రాన్‌లో స్పర్శ కలిగినప్పుడు, మొక్క పైగల చీడ పురుగులు చచ్చిపోగలవు, తాత్త్విక మగుటచే అది వృక్షకణాలోకి చొచ్చుకొనిపోయి రసము పీల్చు పురుగుల్ని నిరోధించగలదు. కాయ తొలుచు పచ్చ పురుగులు, గులాబి వర్ణపు కాయ తొలుచు పురుగులు, పచ్చ పురుగు గ్రేవీవిల్ మరియు తెల్ల ఈగలను శక్తివంతముగా అదుపు చేయగలదు.

చీడ పురుగులపై నువక్రాన్ 40 ప్రభావము వీ ఇతర క్రిమి సంహారక మందు కన్నా చాలా ఎక్కువ. ఎకరాకు దాని ఖర్చు చాలా తక్కువ. మీకు కావలసినదల్లా కలుపుటకు నీళ్లు మాత్రమే. ఇది మొక్క పెరుగుదలలో గూడా సహాయ పడుతుంది.

గుర్తుంచుకోండి—తెల్ల ఈగలు, గ్రేవీవిల్ లేక గొంగళి పురుగులు మొక్కల్ని పాడు చేస్తున్నప్పుడు, నువాన్ 100 ఇసి వాడితే, వాటిని వెంటనే అది హతమార్చగలదు.

డిమెక్రాన్ మరియు నువక్రాన్ కాయ విచ్చుకొన్న తర్వాత గూడా చల్లబడితే, ప్రతి పాడుకాదు.

గుర్తుంచుకోండి—డిమెక్రాన్ మరియు నువక్రాన్ రెండిటినీ విమానం ద్వారా ఉత్తమంగా స్ప్రే చేయవచ్చును.

డిమెక్రాన్ మరియు నువక్రాన్ రెండూ సీబా వారి వాణ్యమైన ఉత్పత్తులు

సస్యరక్షణకు, కీటక సంహారానికి-సీబా
సీబా ఆఫ్ ఇండియా లిమిటెడ్
అగ్రో-కెమికల్స్ డివిజన్, 198, బిమ్‌షెడ్డీ టాటా రోడ్,
బొంబాయి 400-020

ASP/Ciba/C-1

ఇవిగో దొరుకుమ:
1. మెసర్స్: శ్రీ కెమికల్ ఏజెన్సీస్, 8—24—24, మెయిన్ రోడ్, రాజమండ్రి.
2. మెసర్స్: శ్రీ రాజేశ్వరి ట్రేడర్సు, డోర్ నెం: 27—23—238 గోపాలరెడ్డి రోడ్, విజయవాడ బ్రాంచి—భీమవరం.
3. మెసర్స్: రేవా కార్పొరేషన్ 5—9—31/1, బషీర్‌బాగ్, హైదరాబాద్.
4. మెసర్స్: టి.జి.లక్ష్మయ్య సెట్టి, ఆదోని.
5. మెసర్స్: జయ కెమికల్, 24—11—63, పట్నం బజారు, గుంటూరు.

ఎస్ట్రెలా-శక్తి

దీని స్వరం మీ చీనుల్లో గింగురుమనే శక్తి

దీని వెలుగును మీరు స్వయంగా చూడగల శక్తి

మీ ట్రాన్సిస్టర్ మరియు టార్చిలో ఎస్ట్రెలా-శక్తి యొక్క చమత్కారం చూడండి!

ఎస్ట్రెలా బ్యాటరీల శక్తి, బిందువులో సింధు వంటిది ఎస్ట్రెలా బ్యాటరీస్ లి., బొంబాయి 400 019

CMEB-2-353 TET